# వేకువ సమయం

సంపుటి: 14 సంచిక: 142

VEKUVA SAMAYAM TELUGU DAILY

⋆ Mahabubnagar ⋆ Hyderabad ⋆ Miryalaguda & Rangareddy   సంపాదకులు : కె.భాస్కర్‌రావు   రూ.2.00/- పేజీలు 8   తేది: ఆదివారం 14 జూన్ 2026




2వ పేజీలో...



2వ పేజీలో...



2వ పేజీలో...




**హైదరాబాద్, సమయం ప్రతినిధి :** పాస్‌పోర్ట్ సేవల్లో తెలంగాణ పోలీసులకు జాతీయ స్థాయి గుర్తింపు లభించింది. దేశంలోనే ఉత్తమ పోలీసు ధ్రువీకరణ సేవలకు గాను 'ఇన్‌స్టిట్యూషనల్ పెర్ఫార్మెన్స్ అవార్డు' వరించింది. 2025-26 సంవత్సరంలో పాస్‌పోర్ట్ వెరిఫికేషన్‌లో అత్యుత్తమ పనితీరుకు గాను తెలంగాణ పోలీస్ శాఖకు ఈ అవార్డు లభించింది. ఈ మేరకు తెలంగాణ పోలీస్ శాఖను కేంద్ర విదేశాంగ మంత్రిత్వ శాఖ ఎంపిక చేసింది. ఈ అవార్డును అందుకోవాల్సిందిగా డీజీపీ సీవీ ఆనంద్‌కు విదేశాంగ మంత్రిత్వ శాఖ అధికారిక ఆహ్వానం పంపింది. జూన్ 19న న్యూఢిల్లీలో డీజీపీ ఈ అవార్డును అందుకోనున్నారు. కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్.జయశంకర్ చేతుల మీదుగా పురస్కార ప్రదానం జరుగనుంది. వేగవంతమైన, పారదర్శకమైన పోలీసు ధ్రువీ కరణ సేవలకే ఈ గుర్తింపు లభించింది. సాంకేతిక ఆధారిత వెరిఫికేషన్ విధానం.. తెలంగాణ పోలీసులకు జాతీయ ఖ్యాతిని తెచ్చిపెట్టింది. ప్రజా కేంద్రిత సేవలు, సమర్థవంతమైన పనితీరుకు మరో నిదర్శనంగా ఈ అవార్డు నిలిచింది. ఈ ఘనత దేశవ్యాప్తంగా తెలంగాణ పోలీస్ శాఖ ప్రతిష్ఠను మరింత పెంచింది. భవిష్యత్తులో మరింత మెరుగైన సేవలకు ఈ అవార్డు ప్రేరణగా నిలవనుంది.

## భారీ వర్ష సూచన.. CURE పరిధిలో
# హై అలర్ట్ ప్రకటించిన సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, సమయం ప్రతినిధి :** రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నతాధికారులను అప్రమత్తం చేశారు. ముఖ్యంగా హైదరాబాద్ కోర్ అర్బన్ రీజియన్ (CURE) పరిధిలో 'హై అలర్ట్' ప్రకటించాలని, ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాలని ఆదేశించారు. వర్షాల వల్ల నగరవాసులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా యుద్ధ ప్రాతిపదికన సత్వర చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. వాతావరణ శాఖ అందించే వర్ష సూచన వివరాల ఆధారంగా అధికారులు ముందస్తు ప్రణాళికలతో సిద్ధం కావాలని సీఎం సూచించారు. నగరంలో సాధారణంగా రోడ్లపై నీరు నిలిచే ప్రాంతాలు, లోతట్టు, సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి, అక్కడ ముందస్తుగానే అత్యవసర బృందాలను మోహరించాలని ఆదేశించారు.



### శాఖల మధ్య సమన్వయం అవసరం

ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఉండాలంటే వివిధ ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం అత్యంత కీలకమని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. పోలీస్, ట్రాఫిక్ పోలీస్, మున్సిపల్ (GHMC), హైడ్రా (HYDRAA), విద్యుత్ శాఖ (TGSPDCL), వాటర్ బోర్డ్ సహా ఇతర అన్ని సంబంధిత శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో ఒకరితో ఒకరు సమన్వయం చేసుకుంటూ పనిచేయాలన్నారు. ఈ క్రమంలోనే చీఫ్ సెక్రటరీ (CS), డీజీపీ (DGP), CURE స్పెషల్ సీఎస్‌లతో పాటు నగరానికి చెందిన సీనియర్ అధికారులందరితో యుద్ధ ప్రాతిపదికన సమీక్షలు నిర్వహించి, తక్షణ రక్షణ చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూడటం, విద్యుత్ సరఫరాలో అంతరాయాలు, ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడంపై ప్రత్యేక దృష్టి సారించాలని స్పష్టం చేశారు.




**హైదరాబాద్, సమయం ప్రతినిధి :** మీనాక్షి నటరాజన్ విషయంలో బీజేపీ తీరు చూస్తుంటే ప్రజాస్వామ్య దేశంలో ఉన్నామా? లేక నియంత దేశంలో ఉన్నామా? అనే అనుమానం కలుగుతోందని టీపీసీసీ చీఫ్, ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్ వ్యాఖ్యానించారు. శనివారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో ఆయన మాట్లాడుతూ.. మీనాక్షి నటరాజన్‌పై కేసు ఏమీ లేదని.. నోటీసు మాత్రమే ఉందని స్పష్టం చేశారు. రాజ్యసభలో బలం పెంచుకోవాలని కుట్రకు పూనుకున్నారని ఆరోపించారు. గాంధేయవాది, నిజాయతీకి నిలువుటద్దం మీనాక్షి నటరాజన్ అని పీసీసీ చీఫ్ స్పష్టం చేశారు. ప్రధానమంత్రి ఆఫీసు కల్పించుకుని కేసును తప్పుదోవ పట్టించిందని ఆరోపించారు. ఈ విషయంలో ఉరి వేసినా తప్పులేదన్నారు. ప్రధాని నియంతలా వ్యవహరించడం శోచనీయమన్నారు. సుప్రీంకోర్టులో కూడా న్యాయం జరగలేదన్నారు. బీజేపీ ఫాసిస్టు విధానాలు స్పష్టంగా కనిపిస్తున్నాయని వ్యాఖ్యానించారు. మీనాక్షి తనకు సోదరి లాంటివారన్నారు. 24 గంటల్లో ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా స్పందించకపోవడం విచారకరమని తెలిపారు. మీనాక్షిని బలి చేశారని.. ఆమె విషయంలో కొంతమంది బీజేపీ నేతలు సానుభూతి తెలిపినట్లు తెలిసిందని మహేశ్ అన్నారు. బీజేపీ నేతలు దిగజారి ప్రవర్తిస్తున్నారని విమర్శలు గుప్పించారు. లీకు వీరులు.. గ్రీకు వీరులు ఉంటే సీఎం సమగ్రంగా విచారిస్తున్నారని తెలిపారు. ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కి తమపై బురద జల్లుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయాల్లో విభేదాలు సహజమని... అంత మాత్రాన కుట్రకు పాల్పడరన్నారు. ఓటు చోరీ చేసి.. ఇప్పుడు సీటు చోరీ చేశారంటూ వ్యాఖ్యానించారు.







# సంపాదకీయం

## పునర్జాగృత కాంగ్రెస్సే ప్రతిపక్ష బలం

భారతీయ సినిమా చరిత్రలో సీక్వెల్స్ అరుదుగా విజయం సాధించాయి. ప్రేక్షకులు సాధారణంగా ఒరిజినల్ హిట్ సినిమాను చూస్తారు, ఆదరిస్తారు. సీక్వెల్ చూడవచ్చేటప్పటికి కొత్తదనం తగ్గిపోతుంది. కథ నిస్సారమైనదిగా అనిపిస్తుంది. ప్రారంభ సినిమాలో పులకింపజేసిన అనుభూతి అంతగా పునరావృతమవదు. ఇటీవల బాక్సాఫీసు రికార్డులు బద్దలు కొట్టిన 'ధురంధర్' అందుకొక మినహాయింపే అయినా చాలా సీక్వెల్స్ మొదటి హిట్ సినిమా మ్యాజిక్‌ను పునః సృష్టించడంలో విఫలమవుతున్నాయి. 2024 సార్వత్రిక ఎన్నికలలో నరేంద్ర మోదీ నేతృత్వంలోని బీజేపీని ఆశ్చర్యకరంగా సవాల్ చేసిన ఇండియా కూటమి.. 2029 సార్వత్రిక ఎన్నికలలోనూ అటువంటి పోటీని సమర్థంగా ఇవ్వగలదా? ఇవ్వగలదనే నమ్మకాన్ని ఇండియా కూటమి 2.0 ఏమాత్రం ఇవ్వలేకపోతోంది. దానికి బదులుగా అంతర్గత నిర్మాణాత్మక ప్రక్షాళనతో దేశ పురాతన రాజకీయ పక్షమైన కాంగ్రెస్‌ను పునశ్శక్తిమంతం చేయవలసిన అవసరమున్నదని చాలామంది భావిస్తున్నారు.

మరి గత రెండు సంవత్సరాలలో యమునా నదిలో చాలా నీరు ప్రవహించింది. ప్రధాన రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ పలు పరాజయాలను మూటగట్టుకున్నది. ఇండియా కూటమికి వెన్నెముకగా నిలిచిన వివిధ ప్రాంతీయ పార్టీలు గణనీయంగా బలహీనపడ్డాయి. పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలలో ఓడిపోయిన తృణమూల్ కాంగ్రెస్ అంతర్గత తిరుగుబాట్లతో కుదేలయిపోతోంది. మహారాష్ట్రలో శివసేన (యూబీటీ), ఎన్సీపీ (శరద్ పవార్) చీలిపోయాయి. ఢిల్లీలో అధికారాన్ని కోల్పోయిన ఆమ్ ఆద్మీ పార్టీ తన ప్రాసంగికతను నిలుపుకునేందుకు నానా ప్రయాసలు పడుతోంది. ఇంకా ఇతర రాష్ట్రాలలోని ప్రతిపక్షాలు అధికారం కోసం ఎంతగా పోరాడుతున్నాయో మనుగడను కాపాడుకునేందుకు అంతగా ప్రాకులాడుతున్నాయి. ఇండియా కూటమి భాగస్వామ్య పక్షాలు ఇటీవల న్యూఢిల్లీలో సమావేశమై తమ భావి కార్యాచరణ గురించి సమాలోచనలు జరిపాయి. ఉమ్మడి లక్ష్యం, దార్శనికతతో కంటే 2029 లోక్‌సభ ఎన్నికల అనంతరం నరేంద్రమోదీ తిరిగి అధికారానికి రాకుండా నిలువరించాలనే ప్రగాఢ ఆకాంక్షతో మళ్లీ కలగలసిన రాజకీయ శక్తుల సంకీర్ణంగా ఇండియా కూటమి కనిపిస్తోంది.

సమస్యేమిటంటే రాజకీయాలు ఎంతగా అంకగణిత వ్యవహారాలో (ఓట్ల వాటా, సీట్ల సంఖ్య తదితరాలు) అంతగా ప్రజలను సమ్మోహనపరిచే సామర్థ్యం, భావోద్వేగ సంబంధాలతో ముడివడి ఉన్న విషయాలు. సమావేశాలు, సంప్రతింపులతో ఎన్నికల పొత్తులు కుదుర్చుకోవచ్చు. అయితే ఆ పొత్తులలో అవకాశవాదం ఎంతగా ఉన్నదో ఓటర్లు ఇట్టే గ్రహించగలరు. బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో తృణమూల్ కాంగ్రెస్ పాలన అవినీతిమయమని, బీజేపీతో చాటుమాటు ఒప్పందాలు కుదుర్చుకున్నదని రాహుల్‌గాంధీ ఆరోపించారు. మరి ఇప్పుడు తృణమూల్, కాంగ్రెస్ నాయకులు ఒకే వేదిక మీద కనిపిస్తున్నారు! కాంగ్రెస్‌కు విరుద్ధంగా ప్రజలకు బీజేపీ ఒక స్పష్టతనిస్తోంది. ఆ పార్టీ భావజాలంతో మీరు ఏకీభవించకపోవచ్చు, దాని పద్ధతులను మీరు వ్యతిరేకించవచ్చు. అయితే ఆ పార్టీకి నేతృత్వం వహిస్తున్నది ఎవరో ఓటర్లకు తెలుసు, ఆ పార్టీ ఏ లక్ష్యాల కోసం పనిస్తుందో బాగా తెలుసు, అధికారం ఎవరి చేతుల్లో ఉందో కూడా మరీ తెలుసు. వర్తమాన భారత రాజకీయాలలో బీజేపీ ప్రాబల్యం కేవలం నరేంద్ర మోదీకి లభిస్తున్న విశేష ప్రజాదరణ ఫలితం కాదు. ప్రతిపక్షం తరచూ చీలికలు పీలికలై పోతుండడం కూడా అందుకొక కారణం. సదా అంతర్గత జగడాలతో, అనిశ్చిత నాయకత్వాన్ని అందిస్తున్న ప్రతిపక్షం వైపు ఓటర్లు ఎందుకు మొగ్గుచూపుతారు? ఈ వాస్తవం దృష్ట్యా ప్రతిపక్షం తన విధానాలు, తీరుతెన్నులను మౌలికంగా మార్చుకోవల్సిన అవసరం ఉన్నది. ప్రతిపక్షాలు ఎదుర్కొంటున్న సవాలు బహుశా ఇండియా కూటమిని పునరుద్ధరించడం కాకుండా మరింత పాత రాజకీయ శక్తి అయిన కాంగ్రెస్ వ్యవస్థను పునరుజ్జీవింప జేయడమేనని చెప్పవచ్చు. ఇది వర్తమాన రాజకీయ కర్తవ్యం. అదలా ఉంచితే భారత రాజకీయాలకు సంబంధించిన బాగా ఆసక్తికరమైన విశేషం ఈనాటి ప్రాంతీయ పార్టీలలో అనేకం కాంగ్రెస్ విశ్వం నుంచి ప్రభవించినవి కావడమే. మమతా బెనర్జీ పార్టీ తృణమూల్ కాంగ్రెస్, శరద్ పవార్ నేతృత్వంలోని నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ, జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలోని వైఎస్సార్ కాంగ్రెస్ మూలాలు కాంగ్రెస్‌లోనే ఉన్నాయి. ఆ ప్రాంతీయ పార్టీలన్నీ కాంగ్రెస్ చీలిక వర్గాలు. నాయకత్వ వివాదాలు, రాజకీయ ఆకాంక్షలు, ప్రాంతీయ రాజకీయాల ఒత్తిళ్ల కారణంగా ఆయా ప్రాంతీయ పార్టీల నాయకులు కాంగ్రెస్‌తో తెగతెంపులు చేసుకుని స్వంత పార్టీలను నెలకొలుపుకున్నవారే. అయితే విశాల దృష్టితో చూస్తే వారందరూ ఒకే భావజాల ఆవరణంలో ఉన్నవారే, సందేహం లేదు. ఈ పార్టీలన్నీ తమ నామధేయాలు, రాజకీయ అస్తిత్వాల్లో కాంగ్రెస్ ముద్రను ఎందుకు కొనసాగిస్తున్నాయి? ఇందుకు ఒక కారణమున్నది: అవన్నీ కాంగ్రెస్ గర్భాశయం నుంచి పుట్టినవే. గత నాలుగు దశాబ్దాలకు పైగా కాంగ్రెస్ కుటుంబం వివిధ ప్రాంతీయ పార్టీలుగా చీలిపోయింది. ఆ క్రమంలో బీజేపీ వ్యతిరేక ఓటు చెల్లాచెదురైపోయింది, విభజితమైపోయింది. మరో బలహీన బీజేపీ వ్యతిరేక కూటమిని నిర్మించడానికి బదులు కాంగ్రెస్ చీలిక వర్గాలను పునరేకీకరించే అవకాశాలను ఎందుకు అన్వేషించకూడదు? ఒక విలీనం లేదా కనీసం పరస్పర అవగాహనతో ఒక వ్యవస్థీకృత రాజకీయశక్తిగా ఏర్పడడం కాంగ్రెస్‌ను పునశ్శక్తిమంతం చేస్తుంది. ఎన్నికలకు కొన్ని నెలల ముందు నానా పార్టీలతో కట్టే కూటమి కంటే పునరుజ్జీవిత కాంగ్రెస్ చాలా మేలు కాదా? ఇదే జరిగితే ప్రతిపక్షాలకు కాంగ్రెస్ ఒక ప్రధాన కేంద్రంగా ప్రభవిస్తుంది. చిన్న చిన్న పార్టీలతో ప్రభావశీలంగా సంప్రతింపులు జరిపేందుకు కాంగ్రెస్‌కు వెసులుబాటు లభిస్తుంది. అటువంటి ఆలోచన నేడు అవాస్తవికమైనదిగా కన్పించవచ్చు. అయితే రాజకీయాలలో అనూహ్య సంభవాలు ఒక సాధారణ సత్యం. గతంలో ఏం జరిగినా, ఇప్పుడు కాంగ్రెస్ కుటుంబం ఇంకా చీలిపోవడాన్ని ఎందుకు అనుమతించాలి? ఏకీకృత కాంగ్రెస్ ఆలోచన సఫలమవ్వాలంటే, తొలుత కాంగ్రెస్ ఆలోచనలు, ఆచరణల్లో మార్పులు రావల్సిన అవసరమున్నది. ప్రాంతీయ పార్టీలు తిరిగి కాంగ్రెస్ ఛత్రం కిందకు రావాలంటే వాటితో అధికారాన్ని, నాయకత్వాన్ని పంచుకోవడానికి కాంగ్రెస్ అంగీకరించాలి.

## వారం రోజుల విదేశీ పర్యటనకు బయల్దేరిన ప్రధాని మోదీ..

మొదటి పేజీ తరువాయి

**సమయం ప్రతినిధి :** భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ.. ఫ్రాన్స్, స్లోవేకియాల వారం రోజుల పర్యటనకు శనివారం బయలుదేరారు. అక్కడ ఆయన జీ7 శిఖరాగ్ర సమావేశంలో పాల్గొనడం సహా పలువురు ప్రపంచ నాయకులతో ద్వైపాక్షిక సమావేశాలూ నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. భారతదేశ వ్యూహాత్మక దార్శనికతలో ఫ్రాన్స్‌ను ఓ కీలక భాగస్వామిగా అభివర్ణించారు. ఈ ఏడాది ఆరంభంలో ఇరు దేశాల మధ్య సంబంధాలను ప్రత్యేక ప్రపంచ వ్యూహాత్మక భాగస్వామ్యంగా ఉన్నతీకరించినప్పటి నుంచి సాధించిన పురోగతిని సమీక్షించడంపై.. తాను ఇమ్మానుయేల్ మెక్రాన్‌తో సమావేశం కానున్నట్టు తెలిపారు. ఈ భేటీలో ఇరు దేశాధినేతలు పలు ప్రధాన ప్రాంతీయ, ప్రపంచ సమస్యలపైనా చర్చించే అవకాశమున్నట్టు తెలుస్తోంది.

ఫ్రాన్స్ పర్యటన అనంతరం.. స్లోవేకియాలో పర్యటించనున్నారు ప్రధాని మోదీ. 1993లో ఆ దేశానికి స్వాతంత్ర్యం వచ్చాక ఓ భారత ప్రధానమంత్రి అక్కడ పర్యటించడమిదే తొలిసారి కావడం విశేషం. స్లోవేకియా అధ్యక్షుడు పీటర్ పెల్లెగ్రీని, ప్రధాని రాబర్ట్ ఫికోలను కలిసేందుకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నానని ఈ సందర్భంగా మోదీ చెప్పారు. పెరుగుతున్న ద్వైపాక్షిక సంబంధాలలో ఈ పర్యటనను ఓ చరిత్రాత్మక మైలురాయిగా ఆయన అభివర్ణించారు. ఎవియాన్‌లో జరుగుతున్న జీ7 శిఖరాగ్ర సమావేశంలో భారత్ పాల్గొనడాన్ని మోదీ ప్రస్తావిస్తూ.. వరుసగా ఎనిమిదో సారి ఆహ్వానం అందడం గొప్ప అవకాశంగా భావించారు. దీంతో భారత్‌పై దాని అంతర్జాతీయ భాగస్వాములు ఉంచిన విశ్వాసం, ప్రపంచవ్యాప్తంగా భారత్ విస్తరిస్తున్న ప్రభావాన్ని ప్రతిబింబిస్తుందని మోదీ అన్నారు. 'జీ7లో భారత్ తన వాదనను మాత్రమే వినిపించదు. గ్లోబల్ సౌత్ ఆకాంక్షలపైనా గళం విప్పుతుంది' అని చెప్పుకొచ్చారు మోదీ.

**ప్రధాని పర్యటన వివరాలిలా..**

జూన్ 14, 15: స్లోవేకియాకు స్వాతంత్ర్యం వచ్చాక అక్కడ పర్యటిస్తున్న తొలి భారత ప్రధానిగా మోదీ గుర్తింపు పొందనున్నారు. ఆ దేశ అధ్యక్షుడు పీటర్ పెల్లెగ్రీని, ప్రధానమంత్రి రాబర్ట్ ఫికోలతో చర్చలు జరపడం సహా పలువురు వ్యాపార ప్రముఖులనూ కలవనున్నారు.

జూన్ 16–17: ఫ్రాన్స్‌లోని ఎవియాన్‌లో జరిగే జీ7 శిఖరాగ్ర సమావేశానికి మోదీ హాజరుకానున్నారు. కీలకమైన ప్రపంచ, ప్రాంతీయ అంశాలపై అంతర్జాతీయ నాయకులతో చర్చలు జరపనున్నారు. గ్లోబల్ సౌత్ అంశాలపైనా గళమెత్తే అవకాశముంది.

జూన్ 18: పారిస్‌లో జరిగే వివాటెక్ 2026కు ఫ్రాన్స్ ప్రెసిడెంట్ మెక్రాన్‌తో పాటు మోదీ హాజరుకానున్నారు. అక్కడ ఫ్రాన్స్‌లోని భారతీయులతో సంభాషించనున్నారు.

**అజెండా ఇదే..**

ఫ్రాన్స్ అధ్యక్షుడు మెక్రాన్‌తో కలిసి 'భారత్ ఇన్నోవేట్స్' కార్యక్రమంలో పాల్గొనేందుకు ఈ పర్యటన నైస్‌లో ప్రారంభమౌతుందని ప్రధాని మోదీ తెలిపారు. భారత్–ఫ్రాన్స్ ఆవిష్కరణల సంవత్సరంలో భాగంగా జరుగుతున్న ఈ కార్యక్రమం.. పర్యావరణ వ్యవస్థలోని ఆవిష్కర్తలు, స్టార్టప్‌లు, కీలక భాగస్వాములను ఒకవేదికపై చేర్చనుంది. 'ఎన్‌డీఏ ప్రభుత్వం యువత నేతృత్వంలోని అభివృద్ధికి బలంగా కృషి చేస్తోంది. 12 ఏళ్లలో దేశంలోని యువత ఆత్మవిశ్వాసంతో తమ ఆకాంక్షలను సాధించడం విశేషం' అని మోదీ చెప్పారు.

## స్పీకర్ వద్దకు రెబల్ ఎంపీలు.. అధిష్ఠానం అప్రమత్తం.!

మొదటి పేజీ తరువాయి

**సమయం ప్రతినిధి :** తృణమూల్ కాంగ్రెస్(TMC)లో నెలకున్న అంతర్గత సంక్షోభం మరింత ముదురుతోంది. ఆ పార్టీకి చెందిన 19 మంది లోక్‌సభ సభ్యులు తమదే అసలైన టీఎంసీ వర్గమని ప్రకటిస్తూ లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను కలిసి గుర్తింపు కోరేందుకు సిద్ధమౌతున్నారు. పార్టీ అంతర్గత విభేదాలు తీవ్రరూపం దాల్చిన నేపథ్యంలో ఈ పరిణామం దేశ రాజకీయాల్లో చర్చనీయాంశమైంది. ఈ తిరుగుబాటు వర్గానికి నాయకత్వం వహిస్తున్న కూచ్ బెహార్ ఎంపీ జగదీశ్ చంద్ర బర్మా బసునియా ఇప్పటికే స్పీకర్‌కు వినతిపత్రం అందజేసినట్టు తెలిపారు. టీఎంసీ లోక్‌సభ సభ్యుల్లో తమకు మూడో వంతు మద్దతుందని వాదిస్తున్న తిరుగుబాటు వర్గం.. తమ బృందాన్నే అసలైన టీఎంసీగా గుర్తించాలని సభాపతిని కోరనున్నట్లు ప్రకటించారు. ఇదే సమయంలో ఎన్‌డీఏకు మద్దతిచ్చే అవకాశాలపైనా చర్చలు జోరందకున్నాయి. అయితే.. తిరుగుబాటు ఎంపీల వాదనకు చట్టపరమైన బలం లేదని పలువురు టీఎంసీ నేతలు అభిప్రాయపడుతున్నారు. ఇది నిబంధనలకు విరుద్ధమని, సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన తీర్పుల ప్రకారం కూడా ఈ వాదన సరైంది కాదన్నారు. 91వ రాజ్యాంగ సవరణ ప్రకారం, శాసనసభ లేదా పార్లమెంటులో విడిపోతూ ప్రత్యేక వర్గంగా ఏర్పడి గుర్తింపు పొందే అవకాశం లేదని వారు పేర్కొన్నారు. ప్రస్తుతం.. పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం ప్రకారం కనీసం మూడింట రెండొంతుల మంది సభ్యులు మరో రాజకీయ పార్టీలో విలీనమైనప్పుడే అనర్హత నుంచి రక్షణ లభిస్తుందని పలువురు విశ్లేషకులు చెబుతున్నారు. మరోవైపు.. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలపై టీఎంసీ అధిష్ఠానం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. తిరుగుబాటు ఎంపీలపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలన్న అంశంపై కీలక సమావేశాలు నిర్వహిస్తున్నట్లు సమాచారం. ఈ పరిణామాలు పార్టీ అధినేత్రి మమతా బెనర్జీకి కొత్త సవాలుగా మారాయి.

## శ్రీశైలం మల్లన్నకు కోటి విలువైన వెండి, బంగారు ఆభరణాల విరాళం

మొదటి పేజీ తరువాయి

**సమయం ప్రతినిధి :** ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీశైలం శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామిఅమ్మవార్లకు భక్తులు భారీ విరాళాన్ని అందజేశారు. కోటి రూపాయలు విలువచేసే బంగారు, వెండి వస్తువులను మల్లన్న స్వామికి దాతలు సమర్పించారు. కాకినాడ జిల్లా పెద్దాపురానికి చెందిన శ్రీ లలితా ఎంటర్ ప్రైజెస్ మేనేజింగ్ డైరెక్టర్ మట్టే శ్రీనివాస్ దంపతులు వెండి వస్తువులు, బంగారు అభరణాలను స్వామిఅమ్మవార్లకు సమర్పించినట్లు ఈఓ శ్రీనివాసరావు వెల్లడించారు. బంగారు నామాలు, చంద్రవంక కలిగిన వెండి జటాజూటం, పలు వెండి పూజావస్తువులు, బంగారు రుద్రాక్షమాల, మంగళసూత్రాలను సమర్పించారని ఈఓ తెలిపారు. వెండి వస్తువుల బరువు 42 కేజీల 516 గ్రాములు ఉండగా, బంగారు అభరణాల బరువు 73 గ్రాముల 500 మిల్లీ గ్రాములుగా ఉందని వెల్లడించారు. ప్రస్తుతం మార్కెట్‌లో వీటి విలువ సుమారు కోటి రూపాయల వరకు ఉంటుందని చెప్పారు. బంగారు ఆభరణాలు, వెండి వస్తువులను దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులు ఆలా అనిల్ కుమార్ ఆధ్వర్యంలో దేవస్థానానికి దాతలు అందజేశారు.

## ఆయిల్ సంక్షోభానికి చెక్..

న్యూఢిల్లీ : పశ్చిమాసియా యుద్ధం ఎప్పుడు ముగుస్తుందో తెలియడం లేదు.. హార్మూజ్ ఎప్పుడు తెరుచుకుంటుందో అర్థం కావడం లేదు. ఈ యుద్ధం కారణంగా ప్రపంచ వ్యాప్తంగా చమురు సంక్షోభం నెలకొంది. ముఖ్యంగా దిగుమతిపై ఆధారపడిన భారత్, పాకిస్తాన్, బంగ్లాదేశ్, శ్రీలంకతోపాటు యురోపియన్ దేశాలు ఇబ్బంది పడుతున్నాయి. ఇప్పటికే చమురు ధరలు భారీగా పెరిగాయి. భారత్‌లో గ్యాస్, చమురు ధరలను కేంద్రం పెంచింది. ఈ నేపథ్యంలో తాజాగా దేశంలో చమురు సంక్షోభాన్ని తగ్గించేందుకు కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. దేశంలో అత్యవసర ఇంధన నిల్వల సామర్థ్యాన్ని 50 శాతం పెంచబోతోంది. ప్రస్తుతం 60 రోజులకు సరిపడా ఇంధన నిల్వలు ఉండగా, వాటిని 90 రోజుల వరకు పెంచే దిశగా అడుగులేస్తోంది. ఆయిల్ కంపెనీలను ఫ్యూయల్ కెపాసిటీని పెంచుకోవాలని ఆదేశించనున్నట్లు తెలుస్తోంది.దేశంలోని మొత్తం ఇంధన అవసరాల్లో సుమారు 90 శాతం విదేశాల నుంచి దిగుమతుల ద్వారానే తీరుతోంది. పశ్చిమాసియా ప్రాంతం నుంచి ఎక్కువగా చమురు వస్తోంది. ఆ ప్రాంతంలో ఏర్పడిన సంక్షోభం వల్ల సరఫరా చైన్ దెబ్బతిన్నది. అలాంటి పరిస్థితుల్లో దేశ ఆర్థిక వ్యవస్థ, రవాణా రంగం, పరిశ్రమలు దెబ్బతినకుండా ఉండేందుకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం అవసరం అని ప్రభుత్వం భావిస్తోంది.ఇంధన నిల్వలను పెంచడం అనేది కేవలం నిల్వల సామర్థ్యం పెంచడం మాత్రమే కాదు. ఇది దేశ ఇంధన భద్రతను బలోపేతం చేసే వ్యూహాత్మక చర్య. పశ్చిమాసియా సంక్షోభం వల్ల ప్రపంచవ్యాప్తంగా చమురు ధరలు హెచ్చుతగ్గులకు లోనవుతున్నాయి. అలాంటి సమయంలో దేశంలో తగినంత నిల్వలు ఉంటే, ధరలు ఎక్కువగా పెరగకుండా నియంత్రించవచ్చు. అలాగే రవాణా రంగం, వ్యవసాయం, పరిశ్రమలు అంతరాయం లేకుండా కొనసాగవచ్చు. దీర్ఘకాలికంగా చూస్తే ఈ చర్య ఆర్థిక స్థిరత్వానికి దోహదపడుతుంది. అయితే నిల్వలు పెంచడానికి అవసరమైన మౌలిక సదుపాయాలు, నిల్వ ఖర్చులు భారీగా ఉంటాయి. ఆయిల్ కంపెనీలపై ఈ భారాన్ని ఎలా పంచాలనేది కూడా ముఖ్యమైన అంశం.పశ్చిమాసియా ప్రాంతంలో ఉద్రిక్తతలు పెరుగుతున్నప్పుడు చమురు సరఫరా ఎప్పుడైనా ప్రభావితం కావచ్చు. భారతదేశం వంటి దిగుమతి ఆధారిత దేశాలకు ఇది పెద్ద సవాల్. అందుకే ప్రభుత్వం ముందస్తుగా నిల్వలు పెంచి, సంక్షోభం రాకుండా జాగ్రత్తలు తీసుకుంటోంది. ఈ చర్య ద్వారా దేశం ఆకస్మిక సంక్షోభాలను ఎదుర్కొనే సామర్థ్యం పెరుగుతుంది. అలాగే ప్రపంచ వ్యాప్తంగా ఇంధన భద్రతపై దృష్టి పెట్టిన ఇతర దేశాలతో సమానంగా భారతదేశం కూడా అడుగులేస్తోంది. దీర్ఘకాలంలో ఇంధన వైవిధ్యీకరణవైపు కూడా అడుగులేయడం మరింత మంచిదని నిపుణుల అభిప్రాయం.పశ్చిమాసియా సంక్షోభం నేపథ్యంలో ఇంధన నిల్వలను 50 శాతం పెంచే కేంద్ర ప్రభుత్వ నిర్ణయం దేశ ఇంధన భద్రతకు ముఖ్యమైన అడుగు. 60 రోజుల నుంచి 90 రోజులకు నిల్వలు పెంచడం ద్వారా ఆకస్మిక సరఫరా అంతరాయాలను ఎదుర్కోవచ్చు. ఈ చర్య ఆర్థిక స్థిరత్వం, ధరల నియంత్రణ మరియు దేశ భద్రతకు దోహదపడుతుంది.

## జగన్‌కు పాజిటివ్‌గా మారుతోందా..

విజయవాడ : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఏపీలో పటిష్టమైన ఓటు బ్యాంకు ఉంది. అది వచ్చే ఎన్నికల్లోనూ చెక్కు చెదరదన్న నమ్మకంతో వైసీపీ అధినేత జగన్ ఉన్నారు. దీంతో పాటు తమకు అదనంగా మరికొంత బలం తోడవుతుందని, తద్వారా తన గెలుపు ఖాయమని భావిస్తున్నారు. అందుకే అధికార పక్షంపై జగన్ తీవ్ర స్థాయిలో విమర్శలు చేస్తున్నారు. నేరుగా చంద్రబాబుతో పాటు ఆయన కుమారుడు లోకేశ్ లపైన కూడా విమర్శలు చేస్తూ పాలనలో లోటుపాట్లను మీడియా సమావేశాల ద్వారా బయటపెట్టాలని ప్రయత్నిస్తున్నారు. గత ఎన్నికల్లో తనకు దూరమైన వర్గాలు తిరిగి తన చెంతకు చేరతాయని నమ్ముతున్నారు.గత ఎన్నికల్లో మధ్యతరగతి ప్రజలతో పాటు, రెడ్డి సామాజికవర్గంలోనూ ఓట్లు చీలిపోయాయి. ఉన్నత వర్గాల ఓట్లు ఎటూ రాలేదు. దీంతో పాటు ప్రభుత్వ ఉద్యోగులు కూడా అడ్డం తిరిగారు. తమపై పని భారం మోపడంతో పాటు తమకు జీతాలు కూడా సక్రమంగా చెల్లించకపోవడం, ప్రయోజనాలు కూడా ఇవ్వకపోవడంతో అసంతృప్తి చెందిన ప్రభుత్వ ఉద్యోగులు దాదాపు 90 శాతం మందికిపైగా నాటి ఎన్నికల్లో కూటమి వైపునకు మొగ్గు చూపారు. అయితే ఇప్పుడు తనకు దూరమైన అన్ని వర్గాల్లో ప్రభుత్వం పట్ల అసంతృప్తి ఉందని జగన్ భావిస్తున్నారు. ఈ అదనపు బలం దాదాపు పదిశాతం ఓట్లు తనకు యాడ్ అవుతాయని తన సన్నిహితుల వద్ద లెక్కలు చెబుతున్నారని తెలిసిందిగత ఎన్నికల్లో తన సొంత సామాజికవర్గం లో కూడా అసంతృప్తి ఉంది. అయితే ఇప్పుడు పరిస్థితులు మారాయి. రెడ్డి సామాజికవర్గంలో జగన్ పాట్ల సానుభూతి వచ్చిందని భావిస్తున్నారు. ప్రభుత్వ ఉద్యోగులు కూడా గత ప్రభుత్వమే మేలన్న అభిప్రాయంలో ఉన్నారని జగన్ భావిస్తున్నారు. అందుకే ఈ సారి ఎన్నిలకు ముందు జగన్ కొన్ని కీలక నిర్ణయాలు ప్రకటిస్తారని పార్టీ వర్గాలు వెల్లడించాయి.

# ఘనంగా శని త్రయోదశి తిలతైల అష్టోత్తర అభిషేక పూజలు

**పరమశివునికి రుద్రాభిషేకాలు**
**వివిధ ప్రాంతాల నుండి వేలాదిగా తరలివచ్చిన భక్తజనం... స్వామి దర్శనం**
**భక్తులకు నీటి వసతి అల్పాహారం ఏర్పాటు**







**నాగర్ కర్నూల్ సమయం ప్రతినిధి:** శ్రీ పరాభవ నామ సంవత్సరం అధిక జ్యేష్ఠ మాసం కృష్ణ పక్షం శని త్రయోదశి శనివారంనాడు బీజినేపల్లి మండలం పరిధిలోని నంది వడ్డేమాన్ గ్రామంలో గల శ్రీశనేశ్వర స్వామికి భక్తులచే శని గ్రహదోష నివారణకు స్వామివారికి తిలతైలా అభిషేకలు పూజలు భక్తితో వేదమంత్రచరణల మధ్య జరిగాయి. శ్రీసార్థాసప్త జేష్టమాత సమేత శనేశ్వర స్వామికి శనివారం నాడు వివిధ ప్రాంతాల నుండి వచ్చిన వేలాది భక్తులు ప్రత్యేకంగా తిలతైల అభిషేకాల పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు డాక్టర్ గవ్వమఠం విశ్వనాథ శాస్త్రి మాట్లాడుతూ ఈ మాసంలో స్వామివారిని కొలిచిన అత్యధిక సంతృప్తి పొంది విశేష ఫలితాన్ని భక్తులకు ఇస్తారని ఆయన అన్నారు. శనివారం నాడు శని త్రయోదశి రావడం ఈరోజు స్వామివారిని పూజించిన సేవించిన వారికి శనీశ్వర స్వామి కృపా కటాక్షాలు కలుగుతాయని అన్నారు. ప్రతి ఒక్కరు జన్మ రిత్యా,గోచార రీత్యా శనిగ్రహ దోష నివారణకు స్వామివారిని శక్తిమేరకు పూజించాలని అన్నారు. ఈ ఆలయంలో గోన బుద్ధారెడ్డి కాలంనాటి బ్రహ్మసూత్రం గల పరమశివునికి భక్తులచే రుద్రాభిషేక పూజలు, అర్చనలు,దీపారాధన నందీశ్వర స్వామి వారికి ప్రత్యేక అర్చనపూజలు భక్తులచేనిర్వహించారు.అనంతరం భక్తులకు వేద ఆశీర్వచనం తీర్థ ప్రసాదాల, అల్పాహారం పంపిణీ చేశారు. ఈకార్యక్రమం లో ఆలయ ఆలయ చైర్మన్ వెల్దండ గోపాల్ రావు,గ్రామ సర్పంచ్ టి.సుగుణమ్మ, కమిటీ సభ్యులు కెంచె రాజేష్, ప్రభాకరచారి, పుల్లయ్య,అడ్వకేట్ వీర శేఖర్ చారి, శ్రీకాంత్ రెడ్డి,ఆలయ ఆర్చకులు శాంతి కుమార్, ఉమమహేశ్వర్,సిబ్బంది గోపాల్ రెడ్డి భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

## బాధితురాలిని పరామర్శించిన షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**తక్షణ సహాయ నిమిత్తం 50,000 అందించిన ఎమ్మెల్యే**

**(సమయం ప్రతినిధి షాద్నగర్) :** ఖమ్మం జిల్లాలోని రాపర్తి నగర్‌లో జరిగిన ఘటనలో తీవ్ర గాయాలపాలై నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చిన్నారిని షాద్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ పరామర్శించారు.ఈ దారుణ ఘటనలో,మహమ్మద్ గౌస్ అనే 49 ఏళ్ల స్థానిక డ్రైవర్,12 ఏళ్ల మైనర్ బాలికపై లైంగిక దాడికి పాల్పడి,ఆమెను ఒక అపార్ట్‌మెంట్ భవనం పైకప్పు పైనుంచి కిందకు తోసేశాడు.ఈ సంఘటన 2026 జూన్ 6వ తేదీన జరిగింది .ఆ మైనర్ బాలిక కొత్తగూడెం నుండి అపార్ట్‌మెంట్ కాంప్లెక్స్‌లో వాచ్‌మన్‌గా పనిచేస్తున్న తన తాతను కలవడానికి వచ్చింది.నిందితుడు ఆమెను ఒక మూలకు నెట్టి, లైంగికంగా వేధించడానికి ప్రయత్నించాడు.ఆమె ప్రతిఘటించి కేకలు వేయడంతో, తన నేరాన్ని కప్పిపుచ్చుకోవడానికి అతను ఆమెను భవనం పైనుంచి తోసేశాడు. మొదట ఆమె ప్రమాదవశాత్తు పడిపోయిందని వారు భావించారు.ఆమె వెన్నెముక, చేతులు, పక్కటెముకలకు తీవ్రమైన పలు విరుగుళ్లతో పాటు, అంతర్గత గాయాలకు కూడా గురైంది. జూన్ 8, 2026న, ఆమె ఆసుపత్రిలో స్పృహలోకి వచ్చి,జరిగిన దారుణాన్ని తన కుటుంబానికి వివరించినప్పుడు అసలు నిజం వెలుగులోకి వచ్చింది.ఇట్టి విషయం తెలుసుకున్న షాద్ నగర్ ఎమ్మెల్యే ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ గారు పంజాగుట్ట నిమ్స్ ఆసుపత్రికి వెళ్ళి బాధితురాలిని పరామర్శించారు. తక్షణ సహాయంగా 50,000/- అందించారు. ప్రభుత్వ పరంగా సహాయం అందిస్తామని అలాగే నిదితుడి పై కఠిన చర్యలు తీసుకుంటామని బాలికా తల్లిదండ్రులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ నాయకులు సంపత్ కుమార్,ఎన్.రాజు, ఏం. ఎన్.రావు తదితరులు పాల్గొన్నారు.

## ఒకే ఇంట్లో ముగ్గురికి ప్రభుత్వ ఉద్యోగాలు... అయినా రేషన్ కార్డు జారీ...




**సమయం ప్రతినిధి, జోగులాంబ గద్వాల జిల్లా:** ఒకే ఇంట్లో ముగ్గురికి ప్రభుత్వ ఉద్యోగాలు ఉన్నప్పటికీ అర్హతల పరిశీలనలో అధికారుల నిర్లక్ష్యం కారణంగా అనర్హుల కుటుంబాలకు కూడా రేషన్ కార్డులు జారీ అవుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. తాజాగా ఒకే కుటుంబంలో ముగ్గురు ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నప్పటికీ వారికి రేషన్ కార్డు జారీ అయిన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చినట్లు సమాచారం. జోగులాంబ గద్వాల జిల్లాలో ఒకే కుటుంబంలో ఒకరు విద్యుత్ శాఖలో, మరొకరు వ్యవసాయ శాఖలో, ఇంకొకరు అంగన్‌వాడీ టీచర్‌గా విధులు నిర్వహిస్తు ప్రభుత్వ ఉద్యోగులుగా స్థిరమైన ఆదాయం పొందుతు న్నప్పటికీ, ఆ కుటుంబం పేరుపై మల్దకల్ మండల కేంద్రంలో (369230128157) నంబర్ పై రేషన్ కార్డు కొనసాగుతున్నట్లు సమాచారం. నిజమైన పేదవారికీ మరియు అర్హుల కుటుంబాలకు అందాల్సిన సంక్షేమ పథకాల ప్రయోజనాలు ఇలాంటి ఘటనల వల్ల దూరమవుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రేషన్ కార్డు జారీ సమయంలో ఆదాయం, ఉద్యోగ వివరాలు, కుటుంబ ఆర్థిక పరిస్థితులను పూర్తిగా పరిశీలించాల్సిన అవసరం ఉందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. ఈ విషయంపై సంబంధిత అధికారులు స్పందించి, పూర్తి స్థాయి విచారణ చేపట్టి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు. అర్హతలు లేకుండా రేషన్ కార్డులు పొందినట్లు తేలితే, సంబంధిత కార్డులను రద్దు చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

## మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డిని అరెస్ట్ చేసిన పోలీసులు

వికారాబాద్ : వికారాబాద్ జిల్లా పరిగి మండలం కాడ్లాపూర్ రైతులకు మద్దతుగా బయలుదేరిన మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి, పోలీసులు రంగాపూర్ చౌరస్తాలో అరెస్ట్ చేసారు. ఇండస్ట్రియల్ పార్క్ కోసం భూములు ఇవ్వమని గ్రామ సర్పంచ్, రైతులు అమరణ నిరాహారదీక్షకు దిగారు. ఆమరణ నిరాహార దీక్ష చేపట్టిన రైతులను పరామర్శించేందుకు వెళుతుండగా మహేష్ రెడ్డిని పోలీసులు అడ్డుకొని అరెస్ట్ చేసారు. పోలీసుల తీరుపై అయన మండిపడ్డారు.

## ఇన్ యాక్టివ్ గా మారిన బండి

కరీంనగర్ : కొడుకు మీద ఫోక్సో కేసు నమోదైన తర్వాత కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ రాజకీయంగా అంత యాక్టివ్ గా లేరు. పైగా ఆయన తీవ్ర నిరాశలో కనిపిస్తున్నారు. ఒకప్పటి మాదిరిగా ప్రత్యర్థుల మీద ఆయన ఆగ్రహం గా ఉండడం లేదు. తీవ్రస్థాయిలో మాట్లాడటం లేదు. కార్యకర్తలను కలుస్తున్నారు. అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్నారు. ఆ తర్వాత ఢిల్లీ లేదా హైదరాబాద్ వెళ్ళిపోతున్నారు. అత్యంత సన్నిహితులకు మాత్రమే ఆయన దగ్గరగా ఉంటున్నారు.కొద్దిరోజుల క్రితం బండి సంజయ్ ఆ మాత్రం కూడా అందుబాటులో లేకుండా పోయారు. సన్నిహితులకు కూడా ఆయన సమాచారం తెలియదు. ఫోన్ చేస్తే స్విచ్ ఆఫ్ వస్తోంది. ఈ నేపథ్యంలో బండి సంజయ్ కి ఏమైంది.. ఆయన ఏమైపోయారు.. ఉన్నట్టుండి అజ్ఞాతంలోకి ఎందుకు వెళ్లిపోయారు అనే చర్చ నడిచింది. ఇక నమస్తే తెలంగాణ అయితే బండి సంజయ్ మీద టన్నులకొద్దీ బురద కథనాలు రాయడం మొదలుపెట్టింది. అయితే బండి సంజయ్ ఎట్టకేలకు బయటికి వచ్చారు. తాను ఎందుకు అజ్ఞాతంలోకి వెళ్లిపోయానో వివరించారు.బండి సంజయ్ అజ్ఞాతంలోకి వెళ్లలేదు. ఎవరికీ కనిపించకుండా పోలేదు. ఆయన అనారోగ్యానికి గురయ్యారు. కల్తీ పాలు తాగడం వల్ల ఆయన ఆరోగ్యం పాడైంది. దీంతో ఆయన చికిత్స తీసుకోవాల్సి వచ్చింది. గర్జన 20 సంవత్సరాలుగా బండి సంజయ్ కానీ దగ్గు లేదా జ్వరంతో కూడా బాధపడలేదు. హైదరాబాద్ నగరంలో కల్తీ పాలు తాగడం వల్ల ఐదు రోజులు ఆయన మంచానికే పరిమితమయ్యారు. ఇదే విషయాన్ని ఆయన కరీంనగర్ జిల్లా జమ్మికుంట లోని కృషి విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన ప్రకృతి వ్యవసాయ రైతు సమ్మేళనంలో వెల్లడించారు.రైతులు రసాయన ఎరువులకు దూరంగా ఉండాలని.. ప్రకృతి సిద్ధ మీద దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. సేంద్రీయ సాగుతో రైతుల కోటీశ్వరులు కావచ్చని సూచించారు. దేశవ్యాప్తంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రైతులను ప్రకృతిసిద్ధమైన ప్రయత్నాలు చేస్తున్నారని పేర్కొన్నారు. మరోవైపు జమ్మికుంట కృషి విజ్ఞాన కేంద్ర నిర్వాహకులు 10,000 ఎకరాల్లో ప్రకృతి వ్యవసాయం చేయడాన్ని బండి సంజయ్ అభినందించారు.ఇటీవల కాలంలో హైదరాబాద్ నగరంలో కల్తీ ఆహార పదార్థాల వినియోగం పెరిగిపోయింది. ఫుడ్ సేఫ్టీ అధికారులు నిర్వహిస్తున్న దాడులలో ఈ విషయాలు వెలుగుచూస్తున్నాయి. చివరికి కేంద్రమంత్రి కూడా కల్తీ పాల వల్ల అనారోగ్యానికి గురి కావడం ఆందోళన కలిగిస్తోంది.

## చిన్నంబావి మండల కుమ్మరుల నూతన కమిటీ ఎన్నిక

**-వనపర్తి జిల్లా స్టీరింగ్ కమిటీ నాయకుల ఆధ్వర్యంలో ఏర్పాటు**



**వనపర్తి, సమయం ప్రతినిధి :** వనపర్తి జిల్లా చిన్నంబావి మండలానికి సంబంధించిన కుమ్మర కుల సంఘానికి సంబంధించిన చిన్నంబావి మండల కమిటీని శనివారం చిన్నదగడ గ్రామంలో వనపర్తి జిల్లా స్టీరింగ్ కమిటీ నాయకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మండల అధ్యక్షులుగా ఎస్ వెంకట స్వామి చిన్న దగడ, ప్రధాన కార్యదర్శిగా ఎస్ నరేందర్ వెలగొండ, గౌరవ అధ్యక్షులుగా ఎస్ బుచ్చన్న గూడెం, కోశాధికారిగా కే శివకుమార్ గూడెం, ఉపాధ్యక్షులుగా, కాలూరి నారాయణ కాలూర్, పి కురుమయ్య పెద్దదగడ, బి ఉషన్ పెద్ద మార్, ఎస్ ఆంజనేయులు చిన్నదగడ, సహాయ కార్యదర్శిలుగా, జనార్దన్ వెల్టూర్, ఉపేందర్ వెలగొండ, ఎస్ నారాయణ చిన్నదగడ, ప్రచార కార్యదర్శిగా కురుమయ్య వెలగొండ, ఎస్ భాస్కర్ చిన్నదగడ, ఎస్ విష్ణు చిన్నదగడ, వివిధ గ్రామాలకు సంబంధించిన వాళ్లను మండల కమిటీ సభ్యులుగా ఎన్నిక చేయడం జరిగింది, యూత్ కమిటీని కూడా ఏర్పాటు చేయడం జరిగింది, ఈ సందర్భంగా స్టీరింగ్ కమిటీ మెంబర్ బుద్ధారం నరసింహా మాట్లాడుతూ,, కుమ్మర కులస్తులను వృత్తిదారులు గుర్తించి బీసీ బీ నుండి బీసీఏ గ్రూపులోకి మార్చాలని, కుమ్మర వృత్తిపై జీవిస్తున్న కుమ్మర వృత్తిదారులు ప్రమాదవశాత్తు మరణిస్తే వారికి పది లక్షల బీమా సౌకర్యం వర్తింపజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, రాష్ట్రంలో అన్ని గ్రామాల దేవతల ఆలయాలు ఆనాదిగా మా కుమ్మర పూర్వీకులు పూజారులుగా కొనసాగుతుండేవారు కాలాక్రమమైన గ్రామ ఆలయాలు అభివృద్ధి చెందిన తర్వాత, గ్రామంలో ఆలయ కమిటీలను ఏర్పాటు చేసుకొని కుమ్మరిని తొలగించడం జరుగుతుంది, కావున పెద్ద మనసుతో ఆలోచించి గత మాదిరిగా కుమ్మరులను గ్రామదేవత ఆలయాలు పూజలు కొనసాగిస్తూ, ధూప దీప నైవేద్యాలకు మరియు పూజారులకు గౌరవ వేతనం ప్రభుత్వ నిధులు కేటాయించి, మా కుమ్మరులకు జీవనోపాధి కల్పించాలని డిమాండ్ చేశారు, స్కిల్ డెవలప్మెంట్ స్కీమ్ లో భాగంగా ప్రతి జిల్లా కేంద్రంలో వృత్తి శిక్షణ కేంద్రం కొరకు మూడు ఎకరాల భూమి కేటాయించి, ఆధునిక పద్ధతిలో శిక్షణ ఇప్పించి వారికి హాస్టల్ వసతి ప్రభుత్వం నిర్వహించాలని డిమాండ్ చేశారు, వృత్తిపై ఆధారపడి జీవనం సాగిస్తున్న కుమ్మర వృత్తిదారులకు ఉచిత కరెంటు వసతి కల్పించాలని, మరియు తయారుచేసిన పాత్రను అమ్ముకొనుటకు ప్రభుత్వం మార్కెటింగ్ ప్రధాన సెంటర్లలో సెటర్ లేదా దుకాణాలను ఏర్పాటు చేయుటకు స్థలం కేటాయించాలని డిమాండ్ చేశారు, 50 సంవత్సరాలు దాటిన కుమ్మర వృత్తిదారులు కుండలు చేయుటకు వారి శక్తి సామర్థ్యం సరిపోవు కావున ఇట్టి వారికి 5000 పెన్షన్ మంజూరు చేయాలని కోరారు, అదేవిధంగా కుమార్లకు రాజకీయ అవకాశాలు కల్పించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు, రానున్న కాలంలో కుమ్మరులందరం కూడా ఐక్యంగా సంఘంగా సంఘటితంగా సమస్యలపై ఉద్యమించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో, సూగూరు రాములు, వెంకటేష్, బొంబాయిమన్యంకొండ, వెంకటస్వామి, శివకుమార్, బుచ్చన్న రాము, శీను వివిధ గ్రామాలకు సంబంధించిన కుమ్మర్లు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# జీతాలు పెంచాలని నారాయణపేటలో మధ్యాహ్న భోజన వర్కర్స్ ధర్నా

**బీమా సౌకర్యం కల్పించాలి**
**తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రసాద్ డిమాండ్**




**(సమయం ప్రతినిధి, నారాయణపేట) :** నారాయణపేట అంబేద్కర్ చౌరస్తాలో తెలంగాణ ప్రగతిశీల మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ జీతాలు పెంచాలని బీమా సౌకర్యం కల్పించాలని ధర్నా చేయడం జరిగింది.ఈ ధర్నా శిబిరానికి మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు పద్మమ్మ అధ్యక్షతన జరిగింది. ఈ ధర్నా శిబిరానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ ప్రగతిశీల మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రసాద్ పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలలో మధ్యాహ్న భోజన కార్మికులు గత 30 సంవత్సరాలుగా ఎట్టి చాకిరి చేస్తున్నారని వీరికి ఎలాంటి చట్టాలు వర్తించడం లేదని హక్కులు కూడా లేవని గౌరవం వేతనం పేరుతో 3000 మాత్రమే చెల్లించడం విద్యురంగా ఉందని ఈ మూడు వేల రూపాయలు అకారములకు ఎలాంటి అవసరాలకు సరిపోవని మనిషి జీవనానికి సరిపడే జీతభత్యాలను ప్రభుత్వాలు చెల్లించకపోగా అదే గౌరవ వేతనం పేరుతో ఎమ్మెల్యేలు ఎంపీలు మంత్రులు, రాజ్యసభ సభ్యులు లక్షల్లో జీతాలు తీసుకుంటూ అన్ని సౌకర్యాలను పొందుతున్నారు శ్రమను నమ్ముకుని పెట్టుబడి పెట్టి పనిచేసే కార్మికులకు ఎలాంటి హక్కులు చట్టాలు వర్తించటం లేదు. ఈ హక్కుల సాధన కోసం కార్మిక వర్గం కంకణ బద్ధులై పోరాటంలోకి రావాలని పిలుపునివ్వటం జరిగింది. మధ్యాహ్న భోజన వర్కర్స్ కి కేంద్ర ప్రభుత్వం 16000 రాష్ట్ర ప్రభుత్వం 10000 మొత్తం 26 వేల జీతాన్ని తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు మధ్యాహ్న భోజన కార్మికులకు ఎన్ని సంవత్సరాలు పనిచేస్తున్న కనీసం పీఎఫ్ సౌకర్యం లేదు ఈఎస్ఐ సౌకర్యం లేదు గుర్తింపు కార్డులు లేవు బీమా సౌకర్యం అసలు వర్తించలేదు ఈ సౌకర్యాలను వర్తించాలని వర్తింప చేసేందుకు ప్రభుత్వాలు చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు.మధ్యాహ్న భోజన కార్మికులు తమ సొంత పెట్టుబడి మొదటగా పెట్టి పెట్టిన పెట్టుబడి రావడానికి నెలల తరబడి వేచి చూడాల్సి వస్తుందని అప్పులు తెచ్చిన చోట మిర్చీలు కట్టుకోవాలని అదరపు మిత్తిల వారం భరించాల్సి వస్తుందని అందుకనే ప్రగతిశీల మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ గా బ్యాంకుల ద్వారా రుణాలను మంజూరు చేయాలని కోరడం జరిగింది.పాఠశాల విద్యార్థులకు నేడు చెల్లించే మెనూ బిల్లులు ధరల పెరుగుదల కారణంగా అవి సరిపోవటం లేదని నేడు పెరిగిన ధరలను పోల్చి ఒక్కొక్క విద్యార్థి 20 రూపాయలు మెనూ బిల్లు ఇవ్వాలని డిమాండ్ చేయడం జరిగింది. కార్మికుల పోరాటాల ఫలితంగా కోడిగుడ్డును ధరను ప్రత్యేకంగా సాధించుకున్న ప్రభుత్వం చెల్లించే ధరకు మార్కెట్లో చెల్లించే ధరకు రూపాయి రెండు రూపాయలు తేడా ఉంటుంది కార్మికులు ఆదనంగా 2 రూపాయలు భరించి విద్యార్థిని విద్యార్థులకు గుడ్డును వడ్డించడం ఆచరణలో సత్యం కాని విషయం కాబట్టి పాఠశాల విద్యార్థులకు కోడిగుడ్డును ప్రభుత్వమే సరఫరా ఉచితంగా చేయాలని కోరడం జరిగింది.నెల నెల మెనూ బిల్లులు గుడ్డు బిడ్డలు గౌరవితనాలు వారి ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. 60 సంవత్సరములు పైబడిన మధ్యాహ్న భోజన వర్కర్స్ కి రెండు లక్షల పారితోషకం ఇచ్చి పదవి విరమణ చేయాలనే డిమాండ్ చేయడం జరిగింది.ఆ పదవీ విరమణ తర్వాత కొత్త వాళ్ళ ఎంపికలో ఆ కుటుంబా సభ్యులకు అవకాశం కల్పించాలని కోరడం జరిగింది.మధ్యాహ్న భోజన వర్కర్స్ పై పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు వేధించడం మానుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో టి యు సి ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాము నరసింహ పాల్గొని ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు పాల్గొని ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో లక్ష్మి జయమ్మ భాగ్యమ్మ గోవిందమ్మ బేగం రాజమ్మ జ్యోతి గోవిందమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఖాకీ యూనిఫామ్‌లో ఉన్న ఒక సామాన్య దైవం పోలీస్ కానిస్టేబుల్ చంద్రయ్య

**సమాజం నిద్రపోతున్నప్పుడు ఆయన కళ్ళు మేల్కొంటాయి...బాధితుడి కన్నీరు తుడవడానికి ఆయన అడుగులు పరుగు తీస్తాయి!**



**(సమయం ప్రతినిధి గద్వాల) :** పోలీస్ అంటే కేవలం లాఠీ పట్టుకుని భయపెట్టేవాడు కాదు... కష్టాల్లో ఉన్నవాడికి కొండంత అండగా నిలబడేవాడు అని గద్వాల్ ప్రజలకు నిరూపించిన నిజమైన హీరో కానిస్టేబుల్ చంద్రయ్య గారు. ఐదేళ్లుగా ఒకే స్టేషన్‌లో, ఒకే విభాగంలో (Crime Detection) అంతటి నమ్మకాన్ని కాపాడుకుంటూ రావడం వెనుక ఎన్ని త్యాగాలు ఉన్నాయో ఆ దేవుడికే తెలియాలి.

**ఆస్తి పోతే ప్రాణం పోయినట్టుగా ఏడ్చే పేదవాడి గుండె నిబ్బరం ఆయన !**

దొంగతనం జరిగి పోలీస్ స్టేషన్ మెట్లెక్కిన ఏ సామాన్యుడైనా సరే... "నా కష్టం అంతా పోయింది సార్" అని ఏడిస్తే, "నేనున్నాను" అని భుజం తట్టి, ఎస్ఐ గారి మార్గదర్శకత్వంలో క్రైమ్ సీన్‌కు వెళ్తారు చంద్రయ్య గారు. వందల మంది తిరిగే ఆ గద్వాల్ టౌన్‌లో, ఎక్కడో ఒక మూల ఉండే చిన్న క్లూని పట్టుకుని, కంటికి కనపడని దొంగను పక్కాగా ఊహించడం ఆయన నైపుణ్యానికి నిదర్శనం. రికవరీ అయిన సొత్తును తిరిగి తీసుకున్నప్పుడు ఆ బాధితుల కళ్ళలో వచ్చే ఆనంద బాష్పాలే చంద్రయ్య గారి అసలైన ప్రమోషన్లు!

**కంటి నిండా నిద్ర లేదు... ఒంటి నిండా అలసట లేదు!**

ఆ ఫ్లైఓవర్ మర్డర్ కేసును ఒక్కసారి గుర్తుచేసుకుంటే ఒళ్ళు గగుర్పొడుస్తుంది. చేతిలో ఎలాంటి మొబైల్ ఆధారాలు లేవు, క్లూస్ లేవు. కానీ చంద్రయ్య గారి గుండెల్లో మాత్రం "నేరస్తుడు తప్పించుకోకూడదు" అనే కసి ఉంది. ఊరంతా హాయిగా నిద్రపోతున్న అర్ధరాత్రులలో... పదుల సంఖ్యలో ప్రైవేట్ సీసీ కెమెరాల ఫుటేజీలను తెప్పించుకుని, కంప్యూటర్ స్క్రీన్ ముందు కళ్ళు కాయలు కాచేలా చూస్తూ గడిపిన ఆ రాత్రులు... ఆయన డెడికేషన్‌కు నిలువెత్తు సాక్ష్యం. ఆ కఠోర శ్రమే చివరికి నిందితుడి మెడకు ఉచ్చు బిగించింది.

**ఒక తల్లి ప్రాణాన్ని నిలిపిన రక్షకుడు...**

నిజంగా ఆ మైనర్ బాలిక మిస్సింగ్ కేసు విన్నప్పుడు ప్రతి ఒక్కరి కళ్ళు చెమర్చుతాయి. వారం రోజులుగా తిండి తిప్పలు మానేసి, "నా బిడ్డ ఏమైపోయిందో" అని గుండెలు పగిలేలా ఏడుస్తున్న ఆ కన్నతల్లి ఆర్తనాదం చంద్రయ్య గారిని కదిలించింది. 30 నుండి 40 సీసీ కెమెరాలను జల్లెడ పట్టి... బస్టాండ్ కెమెరాలో సరిగ్గా కనపడీ కనపడని ఆ చిన్న నీడను బట్టి, ఆ పసిపాప హైదరాబాద్ బస్సు ఎక్కిందని కనిపెట్టడం మానవాతీతమైన శ్రమ! హైదరాబాద్ లాంటి మహా సముద్రంలో, సీబీఎస్ బస్టాండ్ వద్ద నిందితులను ట్రాక్ చేసి, ఆ అమ్మాయిని సురక్షితంగా తీసుకొచ్చి వాళ్ళ అమ్మ ఒడికి చేర్చినప్పుడు... ఆ తల్లి చంద్రయ్య గారికి మనసులోనే గుడి కట్టి ఉంటుంది.

**సెల్యూట్ చంద్రయ్య !**

మీరు కేవలం డ్యూటీ చేయడం లేదు... చట్టంపై, పోలీస్ వ్యవస్థపై సామాన్యుడికి ఉన్న నమ్మకాన్ని కాపాడుతున్నారు. పై అధికారుల నమ్మకాన్ని నిలబెడుతూ, గద్వాల్ టౌన్ పోలీస్ స్టేషన్‌కు ఒక బ్రాండ్ అంబాసిడర్‌గా మారిన లిమీ అంకితభావానికి, మీ కఠోర శ్రమకు, మీ నిరంతర త్యాగానికి గద్వాల్ ప్రజల తరపున శిరస్సు వంచి నమస్కరిస్తున్నారు.

# మాజీ ఎమ్మెల్యే వర్ధంతి అన్నదాన కార్యక్రమం







**(సమయం ప్రతినిధి ఆత్మకూరు) :** ఆత్మకూరు పట్టణంలో శనివారం శ్రీ శిరిడి సాయిబాబా దేవాలయం నందు మాజీ ఎమ్మెల్యే కీర్తిశేషులు కొత్తకోట దయాకర్ రెడ్డి మూడో వర్ధంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన చిన్న కుమారుడు కార్తీక్ రెడ్డి, రామ లక్ష్మారెడ్డి, రవీందర్ రెడ్డి, కొత్తూరు వెంకటేష్, గాలి పంపు శ్రీనివాసులు, ఎస్టిడి శ్రీనివాసులు, జూరాల తిరుపతయ్య గౌడ్, ఆలయ ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ రావు, దయాకర్ రెడ్డి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# 59 నియోజకవర్గాలు రెండు భాగాలు

హైదరాబాద్ : దక్షిణది రాష్ట్రాలకు దేశ ప్రధాని నరేంద్ర మోడీ గుడ్ న్యూస్ చెప్పారు. కొంతకాలంగా కొంతమంది రాజకీయ నాయకులు దక్షిణాది మీద అడ్డగోలుగా వ్యాఖ్యలు చేస్తున్నారు. కెసిఆర్ నుంచి మొదలు పెడితే రేవంత్ రెడ్డి వరకు దక్షిణాది రాష్ట్రాలను నరేంద్ర మోడీ పట్టించుకోవడంలేదని.. పార్లమెంటు స్థానాల పెంపు విషయంలో కూడా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. అయితే దీనిపై బీజేపీ సరిగా కౌంటర్ ఇవ్వలేకపోయింది. ఇప్పుడు బిజెపి తీసుకొచ్చిన ప్లాన్ ఆ తరహా నాయకుల నోర్లు మూసే విధంగా ఉంది.గతంలో పార్లమెంట్ నియోజకవర్గాల పునర్విభజన అంశం తేలిపోయింది. మెజారిటీ సభ్యులు ఆమోదం తెలపకపోవడంతో ఆ అంశంలో కేంద్ర ప్రభుత్వం విజయం సాధించలేకపోయింది. ఇప్పుడు అంచనాలకు మించిన బలాన్ని సొంతం చేసుకున్న తర్వాత కేంద్రం మరొకసారి డీలిమిటేషన్ బిల్లును తెరపైకి తీసుకొస్తుంది. మన దేశంలో 543 పార్లమెంటు స్థానాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో వీటిని పెంచాలని కేంద్రం భావిస్తున్నది. దీనివల్ల ప్రజలకు మరింత సమర్థవంతమైన పరిపాలన లభిస్తుందని కేంద్రం చెబుతోంది. ఇప్పటికే పార్లమెంటు స్థానాల పెంపు విషయాన్ని ప్రధాని ఆర్థిక సలహా మండలి ప్రకటించింది. కీలకమైన ప్రతిపాదనలను అందించిందిజనాభా పెరిగినప్పుడు ఖచ్చితంగా నియోజకవర్గాల పునర్విభజన సాధ్యమవుతుంది.నియోజకవర్గాల పెంపునకు పెరిగిన జనాభాను మాత్రమే ప్రామాణికంగా తీసుకుంటారు. ప్రస్తుత జనాభా నివేదికలో పట్టణీకరణ.. ఇతర అంశాలను పరిగణలోకి తీసుకోవాలని ప్రధాని ఆర్థిక సలహా మండలి సూచించింది. దీనివల్ల దేశంలో అన్ని ప్రాంతాలకు పరిపాలన మరింత చేరువవుతుందని.. ఆ ప్రజలకు ప్రతినిధులుగా ఎంపీలు ఉంటారని ప్రధాని ఆర్థిక సలహా మండలి ప్రకటించింది..ఇక దేశంలో 543 పార్లమెంటు స్థానాలు ఉన్నాయి. కొత్త ప్రతిపాదనలను కేంద్రం అమలు చేస్తే వాటి సంఖ్య 824కు చేరుకునే అవకాశం ఉంది. పెద్ద రాష్ట్రాలలో సీట్ల పెంపు ఏకంగా 50% వరకు ఉంటుంది. చిన్న రాష్ట్రాలలో ప్రస్తుతం ఉన్న స్థానాలను రెట్టింపు చేస్తారని సమాచారం. దీనివల్ల ఎంపీలు ప్రజలకు మరింత చేరువగా ఉంటారని తెలుస్తోంది.. ప్రధాని ఆర్థిక మండలి నివేదిక ప్రకారం దేశ వ్యాప్తంగా 170 పార్లమెంట్ నియోజకవర్గాలను పునర్విభజిస్తారు. ఇందులో 59 నియోజకవర్గాలు రెండు భాగాలవుతాయి. 111 నియోజకవర్గాలు మూడు భాగాలవు తాయి. దీనివల్ల ప్రజలకు ఎంపీలు మరింత దగ్గరవుతారు. సమస్యలను నేరుగా పరిష్కరిస్తారు.నరేంద్ర మోడీ దక్షిణాది రాష్ట్రాలకు పునర్విభజనలో అదిరిపోయే కానుక ఇచ్చే అవకాశం ఉంది. కేరళ రాష్ట్రంలో ప్రస్తుతం 20 స్థానాలు ఉండగా.. అవి 30 కి పెరుగుతాయి. తమిళనాడులో 39 నుంచి 59.. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటకలో కూడా స్థానాలు పెరిగే అవకాశం ఉంది. ఇక మన దేశంలో అత్యధిక జనాభా ఉన్న ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో పార్లమెంటు స్థానాలు 120కి పెరిగే అవకాశం ఉంది. అక్కడ దాదాపు 80 పార్లమెంటు స్థానాలు ఉన్నాయి.కొత్త నియోజకవర్గాల ఏర్పాటు వల్ల ప్రజల ప్రాతినిధ్యం మెరుగుపడుతుంది.

# మంథన్‌గోడ్ ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం ప్రారంభోత్సవ పోస్టర్ ఆవిష్కరణ

మక్తల్ : మంథన్‌గోడ్ గ్రామ ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం ప్రారంభం గ్రామ విద్యా రంగంలో ఒక చారిత్రాత్మక ముందడుగుగా నిలిచిందని తెలంగాణ రాష్ట్ర మంత్రి వర్యులు శ్రీ వాకిటి శ్రీహరి పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కె. రాజేందర్ గౌడ్ రూపొందించిన ప్రత్యేక పోస్టర్‌ను మంత్రి వాకిటి శ్రీహరి చేతుల మీదుగా ఘనంగా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ చైర్మన్ వనజ ఆంజనేయులు గౌడ్ , గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పులిమామిడి నర్సిములు చందర్ , బోడి శ్రీను, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఇంగ్లీష్ మీడియం ద్వారా గ్రామీణ విద్యార్థులు కూడా పోటీ ప్రపంచంలో ఉన్నత స్థానాలకు చేరుకునే అవకాశం లభిస్తుందని తెలిపారు. గ్రామ సర్పంచ్ కె. రాజేందర్ గౌడ్ ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి చేస్తున్న కృషిని వారు అభినందించారు. గ్రామంలోని తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి, ప్రభుత్వం కల్పిస్తున్న విద్యా సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

# జిల్లా కోర్టు స్థల ఎంపికపై పునరాలోచన అవసరం: న్యాయవాది నిజాంకారి మురళీధర్



**గద్వాల, (సమయం ప్రతినిధి):** జిల్లా కోర్టు సముదాయం నిర్మాణాన్ని ఎవరూ వ్యతిరేకించడం లేదని, అయితే కోట్లాది రూపాయల ప్రజాధనంతో చేపట్టే ఈ ప్రాజెక్టు విషయంలో ప్రజా ప్రయోజనం, అందుబాటు, భద్రత, ఆర్థిక సమర్థత వంటి అంశాలను ప్రభుత్వం సమగ్రంగా పరిశీలించాలని గద్వాలకు చెందిన న్యాయవాది నిజాంకారి మురళీధర్ కోరారు. జిల్లా కోర్టు నిర్మాణానికి అనంతపురం గుట్ట ప్రాంతాన్ని ఎంపిక చేయడంపై ఆయన పలు ప్రశ్నలు లేవనెత్తారు. కోర్టు నిర్మాణంతో ఒక ప్రాంతం అభివృద్ధి చెందుతుందని భావిస్తే, ఆ అభివృద్ధి ఎర్రవల్లి రోడ్డు ప్రాంతానికే ఎందుకు పరిమితం కావాలని ప్రశ్నించారు. ధరూర్ రోడ్డు, డ్యామ్ రోడ్డు, అయిజ రోడ్డు, కొత్తపల్లి, చెనుగోనిపల్లి, పరుమాల, కురవపల్లి, కొండపల్లి ప్రాంతాలను కూడా ప్రత్యామ్నాయాలుగా పరిశీలించే అవకాశం ఉందని సూచించారు. ఎర్రవల్లి రోడ్డు ఇప్పటికే జాతీయ రహదారితో అనుసంధానమై వాణిజ్య, రియల్ ఎస్టేట్ రంగాల్లో వేగంగా అభివృద్ధి చెందిన ప్రాంతంగా మారిందని పేర్కొన్నారు. అలాంటి ప్రాంతంలో మరో భారీ ప్రభుత్వ ప్రాజెక్టును ఏర్పాటు చేయడం వల్ల సమతుల్య అభివృద్ధి జరగదని అభిప్రాయ పడ్డారు. అనంతపురం గుట్ట ప్రాంతాన్ని నిర్మాణానికి అనువుగా మార్చేందుకు సుమారు రూ.19 కోట్ల అదనపు వ్యయం అవసరమవుతుందని, అదే సమయంలో గద్వాల పట్టణానికి సమీపంలో ఐదారు కోట్ల రూపాయలతో పది ఎకరాల భూమిని సేకరించే అవకాశం ఉందని తెలిపారు. అలా చేస్తే ప్రజలకు ప్రయాణ దూరం తగ్గడంతో పాటు మహిళలు, వృద్ధులు, రైతులు, గ్రామీణ ప్రాంతాల కక్షిదారులకు సౌలభ్యం కలుగుతుందని చెప్పారు. న్యాయమూర్తులు, న్యాయవాదులకు కూడా మెరుగైన రవాణా, భద్రతా సౌకర్యాలు లభిస్తాయని పేర్కొన్నారు. ప్రత్యామ్నాయ స్థలాల ద్వారా ప్రభుత్వానికి సుమారు రూ.15 కోట్ల వరకు ప్రజాధనం ఆదా అయ్యే అవకాశం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రజాధనాన్ని ఆదా చేస్తూ కొత్త ప్రాంతాల అభివృద్ధికి అవకాశం కల్పించే ప్రత్యామ్నాయాలు ఉన్నప్పటికీ అనంతపురం గుట్ట ప్రాంతంపైనే ఎందుకు పట్టుదల చూపుతున్నారో ప్రభుత్వం ప్రజలకు స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. జిల్లా కోర్టు అనేది రియల్ ఎస్టేట్ విలువలను పెంచే ప్రాజెక్టు కాదని, ప్రతిరోజూ వేలాది మంది ప్రజలు న్యాయం కోసం చేరుకునే ప్రజా సంస్థ అని ఆయన పేర్కొన్నారు. అందువల్ల కోర్టు స్థల ఎంపికలో ప్రజలకు అందుబాటు, రవాణా సౌలభ్యం, భద్రత వంటి అంశాలనే ప్రధాన ప్రమాణాలుగా పరిగణించాలని సూచించారు. ప్రజల సౌకర్యం, ప్రజాధనం పొదుపు, సమతుల్య అభివృద్ధి అనే లక్ష్యాలను దృష్టిలో ఉంచుకుని జిల్లా కోర్టు స్థల ఎంపికపై ప్రభుత్వం పునరాలోచన చేయాలని న్యాయవాది నిజాంకారి మురళీధర్ విజ్ఞప్తి చేశారు.


## రాష్ట్ర మహాసభల కరపత్రాలు విడుదల




**(సమయం ప్రతినిధి అమరచింత)** అమరచింత మండలకేంద్రంలో శనివారం నాడు తెలంగాణ వ్యవసాయకార్మిక సంఘశీ రాష్ట్ర 4వ మహాసభలు ఈ నెల 20.21.22. తేదీలలో మహబూబ్ నగర్ పట్టణశీ జరుగుతాయని సంఘశీ జిల్లా అధ్యక్షులు యస్. అజయ్ రైతు సంఘశీ జిల్లా కోశాధికారి బి. వెంకటేష్. డివైఎఫ్ఐ. జిల్లాఅధ్యక్షులు టీ. రాఘవేంద్ర లు తెలిపారు.20న జరిగే బహిరంగ సభ కు ముఖ్య అతితి గా త్రిపుర మాజీ ముఖ్య మంత్రి మాణిక్ సర్కార్. కేంద్రకమిటీ సభ్యులు తమ్మినేని విరభద్రం.. కెవిపిఎస్ రాష్ట్రఅధ్యక్షులు.జాన్ వెస్లీ. అఖిల భారత వ్యవసాయకార్మిక సంఘశీ. ప్రధాన కార్యదర్శి బి. వెంకట్.శివ దాసన్. ఎంపీ.లు హాజరు అవుతున్నారని తెలిపారు.. మొదటి రోజు 20న మహబూబ్ నగర్ టౌన్ హాల్ నుంచి భారీ ప్రదర్శన. జూనియర్ కాలేజీ గ్రౌండ్‌లో బహిరంగ సభఉంటుందని తెలిపారు 21.22.తేదీలలో 33జిల్లాల నుంచి 1000మంది ప్రతినిధులు హాజరు అవుతు న్నారు.దేశంలో బిజెపి ఉపాధిని ఎత్తేశే క్రమంలో. కొత్తగా నరేగా చట్టం తెచ్చి కేంద్రం యిచ్చే 90%నిధులను 60%కి తగ్గించారని దింతో రాష్ట్ర ప్రభుత్వాలు 40%భరించలనే కోర్రి పెట్టటడంతో రానున్న రోజుల్లో ఉపాధి హామీ చట్టంలో కూలీలకు పనిదినాలు కల్పించడంలో కేంద్రం విఫలం అవుతుందని విమర్శించారు. కనీసవేతనాలు అమలు చేయాలనీ. రేషన్ షాప్‌ల ద్వారా 14రకాల నిత్యవసర సరుకులు ఇవ్వాలని డీమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు. కె. శంకర్ ఆర్ ఎన్. నాగరాజు. కె. ఆంజనేయులు. బేక్కేశీ కురుమన్న తదితరులు పాల్గొన్నారు.

## 15న దివ్యాంగుల జిల్లా స్థాయి ఆత్మీయ సమ్మేళన సభ

**అధిక సంఖ్యలో దివ్యాంగులు తరలి రావాలి, దివ్యాంగుల సమితి జిల్లా అధ్యక్షులు ఎన్.శ్రీశైలం**





**నాగర్ కర్నూల్, సమయం ప్రతినిధి:** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని బస్టాండ్ పక్కన గల సాయి గార్డెన్ లో ఈ నెల 15న సోమవారం నాడు ఉదయం 10 గంటలకు నాగర్ కర్నూల్ జిల్లా స్థాయి దివ్యాంగుల ఆత్మీయ సమ్మేళన సభ నిర్వహిస్తున్నట్లు నాగర్కర్నూల్ దివ్యాంగుల జిల్లా అధ్యక్షులు నరందాస్ శ్రీశైలం, ప్రధాన కార్యదర్శి మొల్గర పరుశరాములు లు తెలిపారు. ఈ ఆత్మీయ దివ్యాంగుల సమ్మేళనానికి రాష్ట్ర దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య ముఖ్య అతిథులుగా హాజరై దివ్యాంగుల సమస్యలపై మాట్లాడనున్నారని వారు తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లాలోని అన్ని తాలూకా,మండల, గ్రామస్థాయిలోని ప్రతి దివ్యాంగుడు సభలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో దివ్యాంగుల సమస్యలపై మండలం వారీగా సమీక్ష నిర్వహించి దివ్యాంగులకు అవసరమైన అన్ని రకాల న్యాయమైన కోరికలను పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టనున్నట్లు వారి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నాగర్ కర్నూలు శాసనసభ్యులు కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి, ఎమ్మెల్సీ కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ తీగల సునేంద్ర ముఖ్య అతిథులుగా హాజరుకానున్నట్లు తెలిపారు. హాజరయ్యే దివ్యాంగులు మరిన్ని వివరాలకు అధ్యక్షులు సెల్ 9885829837, ప్రధాన కార్యదర్శి సెల్ 9010717322లలో సంప్రదించాలని కోరారు.

# S.I.Rతో ప్రతి BLA ఏజెంట్ అప్రమత్తంగా ఉండాలి....

**మండల స్థాయి సభ్యత్వ నమోదు బూత్ లెవెల్ ఏజెంట్ల సమావేశం..**




**(సమయం ప్రతినిధి గద్వాల) :** గద్వాల నియోజకవర్గం కె. టీ.దొడ్డి మండల కేంద్రంలో నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడులిఆదేశాల మేరకు లికె.టీ.దొడ్డి మండల స్థాయి సభ్యత్వ నమోదు బూత్ లెవెల్ ఏజెంట్ల సమావేశం నిర్వహించారు. బాసు హనుమంతు నాయుడు ఆదేశాల మేరకు కె.టీ.దొడ్డి మండల బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ గౌడ్  హాజరై, దీూా ఏజెంట్లకు దిశా నిర్దేశం చేశారు.... అంతక ముందు,నిన్న గద్వాల బీసీ మాజీ ఎమ్మెల్యే గట్టు భీముడు 7వ వర్ధంతి సందర్భంగా 2 నిముషాలు మౌనం పాటించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ ఎస్ఐర్ (S.I.R)విషయంలో అప్రమత్తంగా ఉండా లని ఆయన సూచించారు.బీజేపీకి అనుకూలంగా లేనిచోట ఓట్లు తొలగించే ప్రమాదం ఉన్నదని,ఇప్పటివరకు ఎస్ఐఆర్ జరిగిన రాష్ట్రాల్లో లక్షలాది ఓట్లు గల్లంతైన విషయాన్ని ప్రస్తావించారు. ఈ నెలలో ప్రారంభమయ్యే ఎస్ఐర్ ప్రక్రియలో ప్రతి బూత్ లెవెల్ కార్యకర్త బూత్ లెవల్ ఏజెంట్గా ప్రతి బూత్ పరిధిలో ఓటర్లను కాపాడుకోవాలని కోరారు. కాంగ్రెస్ సర్కార్ దొంగ ఓట్లను వేయించే పరిస్థితి ఉన్నదని, అప్రమత్తంగా ఉండాలని సూచించారు. డబుల్ ఓట్లను ఏరివేయడంతో పాటు ఏదో ఒక చోట ఓటు హక్కు ఉండేలా చూడాలని తెలిపారు...బాసు హనుమంతు నాయుడు ఆధ్వర్యంలో కె.టీ.దొడ్డి మండలంలో సభ్యత్వ నమోదు ప్రక్రియ పూర్తిస్థాయిలో చేపట్టేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు.కె.టీ.దొడ్డి మండలం సభ్యత్వ నమోదులో ముందుండే విధంగా చర్యలు తీసుకుందామని అందుకు నాయకులు,కార్యకర్తల సహకారం ఎంతో అవసరమన్నారు..ఈ కార్యక్రమంలో BRS సీనియర్ నాయకులు జి.రాఘవేంద్ర రెడ్డి,సోమశేఖర్ రెడ్డి,చక్రీధర్ రెడ్డి,మాజీ ఎంపిటిసి వెంకటన్న,సూర్యప్రకాశ్,నరసింహులు,జగదీష్,నక్క  రవి,సురేష్,కృష్ణారెడ్డి, వీరారెడ్డి,గోవిందు,రవి,  ప్రహ్లాద్,శ్రీకాంత్,నాగరాజు,రవి,వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## 97 శాతం తగ్గిన మొబైల్ డేటా చార్జీలు

హైదరాబాద్ : పెట్రోల్ ధరలు పెరిగాయని, డీజిల్ ధరలు పెరిగాయిని, గ్యాస్ ధరలు పెరిగాయని, కంరెటు చార్జీలు పెరిగాయని, బస్సు చార్జీలు పెరిగాయని వామపక్ష పార్టీలు, విపక్షాలు ఆందోళనలు చేయడం సహజం. బీజేపీ అధికారం లోకి వచ్చిన నాటి నుంచి పెట్రో, గ్యాస్ ధరలపైనే విపక్షాలు ఎక్కువగా ఆందోళన చేశాయి. అయితే ధరలు తగ్గినప్పుడు మాత్రం ఎవరూ స్వాగతించరు. అయితే రోజురోజుకు అన్నింటి ధరలు పెరుగుతున్నాయి. కానీ 12 ఏళ్లలో అనూహ్యంగా ఒకదాని ధర 97 శాతం తగ్గింది. అందరికీ అందుబాటులోకి వచ్చింది. అందే మొబైల్ డేటా.కేంద్ర ప్రభుత్వం డిజిటల్ రంగంలో సాధించిన అపూర్వ విజయాన్ని వెల్లడించింది. 2014లో 1 గిగాబైట్(జీబీ) డేటా ధర రూ.269 ఉంటే, ప్రస్తుతం అది కేవలం రూ.9.2కి తగ్గింది. అంటే గత 4,399 రోజుల్లో (సుమారు 12 ఏళ్లలో) డేటా ధరలో 97 శాతం తగ్గుదల నమోదైంది.ఇది భారత్ డిజిటల్ చరిత్రలో ఒక మైలురాయి. ఈ అద్భుత మార్పు వెనుక కేంద్ర ప్రభుత్వం నిరంతరం చేపట్టిన డిజిటల్ ఇండియా కార్యక్రమం, భారత్‌నెట్ ప్రాజెక్ట్, ఆప్టికల్ ఫైబర్ విస్తరణ, పోటీతత్వం ప్రోత్సాహం, 2016లో రిలయన్స్ జియో ప్రవేశం వంటి అనేక అంశాలు కలిసి ఈ ధరల తగ్గుదలకు దోహదపడ్డాయి. ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో ఇంటర్నెట్ సేవలను విస్తరించడం, స్పెక్ట్రం అలాట్‌మెంట్‌లో పారదర్శకత, 5జీ సేవల వేగవంతమైన రోల్‌అవుట్ వంటి చర్యలు డేటా సరఫరాను భారీగా పెంచి, ధరలను తగ్గించాయి.ఈ చౌక డేటా ధరల వల్ల దేశవ్యాప్తంగా కోట్లాది మంది సామాన్యులు, విద్యార్థులు, రైతులు, చిన్న వ్యాపారులు, మహిళలు, గ్రామీణ యువతకు అధునాతన ఇంటర్నెట్ సేవలు సులభంగా అందుబాటులోకి వచ్చాయి. విద్యా రంగంలో ఆన్‌లైన్ క్లాసులు, డిజిటల్ లెర్నింగ్ ఆరోగ్య రంగంలో టెలి మెడిసిన్ సేవలు, ఆర్థిక రంగంలో యూపీఐ, డిజిటల్ బ్యాంకింగ్, చిన్న వ్యాపారాలు ఆన్‌లైన్ ద్వారా దేశవ్యాప్తంగా మార్కెట్‌ను చేరుకోవడానికి చౌక డేటా ధరలు ప్రధాన ఆధారం అయ్యాయి.ప్రస్తుతం భారత్ ప్రపంచంలోనే అత్యంత చౌకైన డేటా ధరలు కలిగిన దేశాల్లో ఒకటిగా నిలిచింది.

## పబ్లిక్ గార్డెన్ టూ లక్డీకాపూల్ 1.5 కిలోమీటర్ల వై షేప్ లో ఫ్లైఓవర్

హైదరాబాద్ : హైదరాబాద్‌లో రోజురోజుకూ పెరిగిపోతున్న ట్రాఫిక్ కష్టాలకు చెక్ పెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం మరో ప్రతిష్టాత్మక ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టింది. ముఖ్యంగా కోర్ సిటీ పరిధిలోని నాంపల్లి, అసెంబ్లీ, లక్డీకాపూల్ మార్గాల్లో నిత్యం నరకంగా మారుతున్న వాహనాల రద్దీని నియంత్రించడానికి సరికొత్త ఫ్లైఓవర్ నిర్మాణాన్ని ప్రతిపాదించింది. పబ్లిక్ గార్డెన్ నుంచి అసెంబ్లీ వెనుక వైపుగా లక్డీకాపూల్ వరకు దాదాపు 1.5 కిలోమీటర్ల పొడవున ఆంగ్ల అక్షరం 'జ' (వై) ఆకారంలో నిర్మించ తలపెట్టిన ఈ వంతెనకు హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (హెచ్‌ఎండీఏ) ప్రణాళికలు, డిజైన్లను సిద్ధం చేసింది.సాధారణంగా నగరంలో ఫ్లైఓవర్ల నిర్మాణాల సమయంలో ప్రైవేటు ఆస్తుల సేకరణ పెద్ద సవాలుగా మారుతోంది. భూసేకరణ కారణంగా కోర్టు కేసులు, పరిహారం వివాదాలు తలెత్తి ప్రాజెక్టులు ఏళ్ల తరబడి ఆలస్యం అవుతున్నాయి. ఈ చేదు అనుభవాలను దృష్టిలో ఉంచుకుని.. ఈ ప్రతిపాదిత వంతెనను గరిష్ఠంగా ప్రభుత్వ భూముల్లోనే నిర్మించేలా అధికారులు చాకచక్యంగా ప్లాన్ చేశారు. ఇందుకోసం క్షేత్రస్థాయిలో హెచ్‌ఎండీఏ ఇప్పటికే సమగ్ర సర్వేను పూర్తి చేసింది. దాదాపు 99 శాతం వరకు ప్రభుత్వ ఆస్తులను కేటాయించింది. ముఖ్యంగా ప్రైవేటు ఆస్తుల అవసరం ఎక్కువగా లేకుండా, ఎక్కడా వివాదాలకు తావులేకుండా ఈ ఫ్లైఓవర్ అలైన్‌మెంట్‌ను రూపొందించింది.ఈ ప్రతిపాదిత ఫ్లైఓవర్ నాంపల్లిలోని పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ ముందు భాగం నుంచి ప్రారంభం అవుతుంది. అక్కడ నుంచి పబ్లిక్ గార్డెన్ మీదుగా, అసెంబ్లీ వెనుక వైపు నుంచి రైల్వే లైన్ వెంబడి ముందుకు సాగుతుంది. లక్డీకాపూల్ వద్దకు చేరుకోగానే ఈ వంతెన రైల్వే లైన్ మీదుగా ప్రయాణించి లక్డీకాపూల్ జంక్షన్‌ను దాటుతుంది. ఇక్కడే అసలు ఇంజినీరింగ్ అద్భుతం జరగనుంది. జంక్షన్ దాటిన తర్వాత ఈ ఫ్లైఓవర్ రెండుగా చీలిపోతుంది. అంటే 'వై' షేప్‌గా మారుతుంది. ఇందులో ఒక మార్గం నేరుగా మాసబ్ ట్యాంక్ వైపు వెళ్లే రహదారికి, మరో మార్గం ఖైరతాబాద్ వైపు వెళ్లే రహదారికి అనుసంధానం అవుతుంది. సైఫాబాద్ పోలీస్ స్టేషన్ కంటే ముందే లక్డీకాపూల్ ప్రధాన రహదారిపై ఈ వంతెన ల్యాండ్ అయ్యేలా డిజైన్ చేశారు.హైదరాబాద్-విజయవాడ రహదారికి అనుసంధానంగా ఉండే ఈ కోర్ సిటీ రూట్‌లో భారీ వాహనాల రాకపోకల వల్ల రాత్రి వేళల్లోనూ తీవ్ర ట్రాఫిక్ జామ్ ఏర్పడుతోంది. ముఖ్యంగా అసెంబ్లీ సమావేశాల సమయంలో విధించే ఆంక్షల వల్ల వాహనదారులు నానా అవస్థలు పడుతున్నారు. ఈ కొత్త వంతెన అందుబాటులోకి వస్తే నాంపల్లి వైపు నుంచి వచ్చే వాహనాలు ఖైరతాబాద్ లేదా మాసబ్ ట్యాంక్ వైపు సిగ్నల్ ఫ్రీగా వెళ్లవచ్చు. అయితే, ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా దీనిని పూర్తిగా 'వన్-వే'గా మార్చనున్నారు. నాంపల్లి నుంచి వెళ్లే వాహనాలకు మాత్రమే దీనిపై అనుమతి ఉంటుంది.

# నెలవారీ నేర సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ డి. జానకి



మహబూబ్‌నగర్, (సమయం ప్రతినిధి): మహబూబ్‌నగర్ జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా ఎస్పీ శ్రీమతి డి. జానకి, ఐపీఎస్ నెలవారీ నేర సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా పరిధిలోని డీఎస్పీలు, సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు, స్టేషన్ హౌస్ అధికారులు తదితర పోలీసు అధికారులు హాజరయ్యారు. సమావేశంలో జిల్లా వ్యాప్తంగా నమోదైన వివిధ రకాల నేరాలపై సమగ్ర సమీక్ష నిర్వహించిన ఎస్పీ, పెండింగ్ కేసుల దర్యాప్తును వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మహిళలు, చిన్నారులపై జరిగే నేరాలు, పోక్సో కేసులు, ఆస్తి సంబంధిత నేరాలు, సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలు, మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. జిల్లాలో మాదకద్రవ్యాల నిర్మూలనకు చేపడుతున్న చర్యలను సమీక్షించిన ఆమె, విద్యాసంస్థల పరిసరాలు, ప్రజా ప్రదేశాలు, అనుమానిత ప్రాంతాల్లో నిరంతర తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. మాదకద్రవ్యాలు, గుట్కా, పొగాకు ఉత్పత్తుల విక్రయాలకు పాల్పడే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. సైబర్ నేరాల నివారణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ప్రజల్లో విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఆన్‌లైన్ మోసాలు, నకిలీ పెట్టుబడి పథకాలు, ఫోన్ కాల్స్, సోషల్ మీడియా ద్వారా జరిగే మోసాల పట్ల ప్రజలను అప్రమత్తం చేయాలని అధికారులకు సూచించారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్లు, ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై నిఘా పెంచాలని, వారి కదలికలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను సత్వరమే పరిష్కరించే విధంగా పనిచేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్లలో పెండింగ్‌లో ఉన్న పిటిషన్లు, ఫిర్యాదుల పరిష్కారం, కోర్టు విచారణలో ఉన్న కేసుల పురోగతి, వారెంట్ల అమలు, పరారీలో ఉన్న నిందితుల అరెస్టులు, కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమాలపై కూడా సమీక్ష నిర్వహించారు. జిల్లాలో నేరాల నియంత్రణ, ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందించడమే పోలీసు శాఖ ప్రధాన లక్ష్యమని ఈ సందర్భంగా ఎస్పీ డి. జానకి పేర్కొన్నారు. ఈ సమావేశంలో డీఎస్పీ వెంకటేశ్వర్లు, డీసీఆర్‌బీ డీఎస్పీ రమణ, వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ అప్పయ్య, టూ టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇజాజుద్దీన్, జడ్చర్ల టౌన్ ఇన్‌స్పెక్టర్ కమలాకర్, జడ్చర్ల రూరల్ సీఐ మహేష్, భూత్పూర్ సీఐ రామకృష్ణ, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ మోతిరాం తదితర అధికారులు పాల్గొన్నారు.

## డేటా సెంటర్లు... 9.1 గిగావాట్ల ఐటీ విద్యుత్ లోడ్‌కు ప్లానింగ్

విశాఖపట్టణం : ఏపీలోని విశాఖపట్టణం డేటా సెంటర్లకు కేంద్రంగా మారుతోంది. ఆ మేరకు సీఎం చంద్రబాబు నాయుడు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. అయితే, డేటా సెంటర్లకు లోటులేకుండా విద్యుత్ ను అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. డేటా సెంటర్ రంగానికి అవసరమైన విద్యుత్ సరఫరా కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దీర్ఘకాలిక పవర్ ట్రాన్స్ మిషన్ రోడ్ మ్యాప్‌ను రూపొందించింది. రాబోయే పదేళ్లలో డేటా సెంటర్ల విద్యుత్ అవసరం దాదాపు 15 గిగావాట్లకు చేరుకునే అవకాశం ఉందని అంచనా వేస్తున్న ప్రభుత్వం.. అందుకు తగిన విధంగా మౌలిక సదుపాయాల అభివృద్ధికి చర్యలు చేపడుతోంది. విద్యుత్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ అధ్యక్షతన జరిగిన సమీక్ష సమావేశంలో డేటా సెంటర్లకు లోటు లేకుండా విద్యుత్ ను అందించేందుకు ప్రణాళికలపై చర్చించారు. విశాఖపట్టణం ప్రాంతంలో ప్రస్తుతం 16భారీ డేటా సెంటర్ ప్రాజెక్టులు వివిధ దశల్లో ఉన్నాయని ఏపీ ట్రాన్స్‌కో అంచనా వేసింది. వీటి ద్వారా సుమారు 9.1 గిగావాట్ల ఐటీ విద్యుత్ లోడ్ ఏర్పడనుండగా.. అనుబంధ మౌలిక వసతులు, అంతర్జాతీయ ప్రమాణాల అవసరాలను కలుపుకుని మొత్తం విద్యుత్ డిమాండ్ 2036–37 నాటికి 15 గిగావాట్లకు చేరే అవకాశం ఉందని అధికారులు పేర్కొన్నారు. ఈ అవసరాలను తీర్చేందుకు 765 కేవీ, 400 కేవీ, 220 కేవీ స్థాయిల్లో ట్రాన్స్ మిషన్ నెట్ వర్క్ ను అభివృద్ధి చేసేందుకు అధికారులు నిర్ణయించారు. ట్రాన్స్‌మిషన్ నెట్‌వర్క్ అభివృద్ధి కోసం పెందుర్తి, అచ్యుతాపురం, పలాస, పద్మనాభం, మాకవారిపాలెం వంటి కీలక సబ్ స్టేషన్లను అనుసంధానించేలా ఈ వ్యవస్థను నిర్మించనున్నారు. ఈ నెట్‌వర్క్ 2034 నాటికి 15 గిగావాట్లకుపైగా డేటా సెంటర్ లోడ్‌ను మోయగల సామర్థ్యంతో రూపుదిద్దుకోనుంది. ఈ ప్రణాళికలో భాగంగా రాంబిల్లి డేటా సెంటర్ క్లస్టర్ అభివృద్ధిపైనా అధికారులు ప్రత్యేక దృష్టిని సారించారు. ఈ ప్రాంతంలో భారీ పెట్టుబడుల కోసం కొత్త 400 కేవీ, 200 కేవీ సబ్ స్టేషన్లతో పాటు అధిక సామర్థ్యం కలిగిన ప్రత్యేక విద్యుత్ ప్రసార మౌలిక వసతులు, ట్రాన్స్ మిషన్ కారిడార్లు ఏర్పాటు చేయనున్నారు. అదేవిధంగా తార్లువాడ, ముడసర్లోవ, పోలేపల్లి, చిన్నిపాలెం ప్రాంతాల్లో కూడా డేటా సెంటర్ హబ్‌ల కోసం అవసరమైన విద్యుత్ మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. గూగుల్, రిలయన్స్, టీసీఎస్ హైపర్‌వాల్ట్, సీటీఆర్ ఎల్‌ఎస్ , జీఎంఆర్ వంటి ప్రముఖ సంస్థలు విశాఖలో డేటా సెంటర్లు ఏర్పాటు చేయడంపై ఆసక్తి చూపుతున్నాయని అధికారులు వెల్లడించారు. ఈ పెట్టుబడులు రాష్ట్రంలో ఉపాధి అవకాశాలను పెంచడంతో పాటు ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోని ప్రధాన డిజిటల్ మౌలిక వసతుల కేంద్రంగా నిలబెడతాయని ప్రభుత్వం ఆశాభావం వ్యక్తం చేసింది.

## ఇకపై డిజిటల్ పౌర సేవల కేంద్రాలుగా సహకార సంఘాలు

నల్గొండ : గ్రామీణ ప్రాంతాల ప్రజలు ఒక చిన్న సర్టిఫికేట్ కోసమో, పాస్‌పోర్ట్ దరఖాస్తు కోసమో పట్టణాల్లోని మీసేవ కేంద్రాల చుట్టూ తిరిగే రోజులకు త్వరలోనే తెరపడనుంది. గ్రామాల పరిధిలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలనే ఇకపై మల్టీ సర్వీస్ డిజిటల్ హబ్‌లుగా మార్చాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. కేంద్ర ప్రభుత్వ డిజిటల్ భారత్ చొరవతో, నాబార్డు సమన్వయంతో రూపుదిద్దుకుంటున్న ఈ సరికొత్త కామన్ సర్వీస్ సెంటర్ల (సీఎస్‌సీ) ద్వారా.. ఆధార్, పాన్ కార్డు సేవలతో పాటు వందలాది ప్రభుత్వ, ప్రైవేటు సేవలను రైతుల వద్దకే తెస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలు చిన్న డిజిటల్ పని కోసమైనా, ప్రభుత్వ సేవలను పొందాలన్నా మండల కేంద్రాలకో లేదా పట్టణాలకో పరుగులు తీసే రోజులు త్వరలోనే కానరాకుండా పోనున్నాయి. ఇకపై మీ గ్రామంలో ఉండే ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల (పీఏసీఎస్) ద్వారానే సమస్త డిజిటల్ పౌర సేవలను అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం రంగం సిద్ధం చేసింది. కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు.. రాష్ట్ర సహకార శాఖ ఆధ్వర్యంలో ఈ సంఘాలన్నింటినీ కామన్ సర్వీస్ సెంటర్లుగా (సీఎస్‌సీ) మార్చే ప్రక్రియ శరవేగంగా సాగుతోంది. సాధారణంగా ప్రాథమిక సహకార సంఘాలు అంటే కేవలం రైతులకు రుణాలు ఇవ్వడం, ఎరువులు, విత్తనాలు పంపిణీ చేయడానికే పరిమితం అనే భావన ఉంది. అయితే వీటికి పూర్తిస్థాయిలో డిజిటల్ హంగులు అద్ది, డిజిటల్ భారత్ పథకంలో భాగంగా గ్రామీణులకు అవసరమైన అన్ని రకాల సామాజిక, సంక్షేమ, విద్యా, ఆరోగ్య సేవలను ఒకే చోట అందించాలని కేంద్రం నిర్ణయించింది. ఇందులో భాగంగానే కేంద్ర సహకార శాఖ, ఐటీ మంత్రిత్వ శాఖ, నాబార్డుల మధ్య జాతీయ స్థాయిలో కీలక అవగాహన ఒప్పందం కుదిరింది. ఈ సరికొత్త డిజిటల్ విప్లవం ద్వారా పీఏసీఎస్‌లు కేవలం వ్యవసాయ కేంద్రాలుగానే కాకుండా గ్రామీణ ప్రాంతాల్లో సరికొత్త ఉపాధి అవకాశాలను సృష్టించే డిజిటల్ హబ్‌లుగా రూపాంతరం చెందనున్నాయి. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 908 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు ఉన్నాయి. వీటిని ఈ ఏడాది ఆఖరు నాటికి వంద శాతం కామన్ సర్వీస్ సెంటర్లుగా మార్చాలనేది ప్రభుత్వ లక్ష్యం. అయితే తొలి విడతగా రాబోయే ఆగస్టు 15వ తేదీ నాటికి 562 సంఘాల్లో సేవలను ప్రారంభించేందుకు ఐటీ శాఖ మద్దతుతో లైసెన్సులు, ఆన్‌లైన్ అనుసంధాన ప్రక్రియను పూర్తి చేశారు. ఇప్పటికే 15 కేంద్రాల్లో ప్రయోగాత్మకంగా కార్యకలాపాలు కూడా మొదలయ్యాయి. అలాగే డిజిటల్ సేవలతో పాటుగా ప్రభుత్వ, వ్యాపార విభాగాలు కూడా ఇక్కడే కొలువుదీరనున్నాయి. అయితే ఈ కామన్ సర్వీస్ సెంటర్లలో ఆధార్ కార్డు అప్‌డేట్, పాన్ కార్డు, పాస్‌పోర్ట్ దరఖాస్తులు, ఓటరు గుర్తింపు కార్డులు, జనన మరణాల నమోదు చేసుకోవచ్చు. అంతేకాకుండా ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన, భూసార పరీక్ష కార్డులు, డెయిరీ, మత్స్య పరిశ్రమ సేవలు, రేషన్, గోదాముల నిర్వహణ వంటి సేవలను కూడా అందిస్తారు.

# ఫీల్ గుడ్ సరే...వీటి సంగతేంటీ...

విజయవాడ : అధికారాన్ని కోల్పోయిన తర్వాత వైసీపీలో విపరీతమైన నిరాశ కనిపిస్తోంది. అందువల్లే ఏ మాత్రం అవకాశం దొరికినా సరే వదిలిపెట్టకుండా దాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తోంది. జరిగింది ఇసుకంత అయితే.. దానిని పెద్ద బండరాయి లాగా చూపించే ప్రయత్నం చేస్తోంది. ఇది కూటమి ప్రభుత్వానికి ఇబ్బందికరంగా మారింది. అయితే ఇటువంటి లోపాల మీద కూటమి ప్రభుత్వ పెద్దలు చర్యలు తీసుకోకపోతే ఇబ్బంది పడాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. అభివృద్ధి, సంక్షేమం అని చెబుతున్నప్పటికీ కూటమి ప్రభుత్వం కచ్చితంగా వీటి మీద దృష్టి పెట్టాలి. అన్ని రకాలుగా పింఛన్లను భారీగా పెంచామని ప్రభుత్వం చెబుతోంది. కానీ రెండు సంవత్సరాల కాలంలో ఇంతవరకు కొత్త పింఛన్లను మంజూరు చేయలేదు. కొత్తగా ఇళ్ల స్థలాలు ఇవ్వలేదు. గృహాలను కూడా నిర్మించలేదు. నాడు వైసిపి అధికారంలో ఉన్నప్పుడు అనర్హులకు పింఛన్లు ఇచ్చారు. వారిపై ఇంతవరకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకోలేదు. రీసర్వే సమస్యను ఇంతవరకు పరిష్కరించలేదు. క్వాంటం వ్యాలీ.. డేటా సెంటర్లు.. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వల్ల సామాన్యులకు ఏ విధమైన ఉపయోగం లభిస్తుందో వివరించాల్సిన బాధ్యత కూటమి ప్రభుత్వం మీద ఉన్నది. జగన్ అధికారంలో ఉన్నప్పుడు ఉద్యోగుల జీతాలు ఆలస్యం అయ్యేవి. విశ్రాంత ఉద్యోగుల పింఛన్లు కూడా సరిగా వచ్చేవి కాదు. పిఆర్సి అమల్లో జగన్ ప్రభుత్వం మొండిగా ఉండేది. చివరికి సిపిఎస్ రద్దు చేస్తామని చెప్పిన జగన్ వెనుకడుగు వేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉద్యోగుల విషయంలో సానుకూల ధోరణితో కనిపిస్తోంది. వేల కోట్ల బకాయిలు విడుదల చేసింది. ఉద్యోగుల సమస్యల మీద దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. అమరావతి నిర్మాణంలో ప్రభుత్వం ఇంకా వేగం పెంచాల్సి ఉంది. కొన్ని విషయాల పట్ల పాఠాలు నేర్చుకోవాలి. ముఖ్యంగా ప్రభుత్వ భవనాలు.. సముదాయాల నిర్మాణం మీదనే ప్రభుత్వం దృష్టి సారించింది. అయితే పబ్లిక్ యాక్టివిటీ లో వేగం పెరగాలంటే కచ్చితంగా లే అవుట్లు డెవలప్ కావాలి. అవి లేకుండా అమరావతిలో ఎవరు కూడా ఇల్లు కట్టుకునే సాహసం చేయరు. వ్యాపారాలు ప్రారంభించలేరు. వైసీపీ పరిపాలనలో ఏపీ రాష్ట్రంలో ఆర్థిక లోటు పెరిగిపోయింది. సంక్షేమ పథకాలకు మాత్రమే నిధుల సర్దుబాటు జరుగుతోంది. అభివృద్ధి పనుల విషయంలో కాస్త ఇబ్బందికరమైన వాతావరణం ఏర్పడుతోంది. అప్పుల మీదనే ఆధార పడాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. అందువల్ల అప్పుల భారం పెరిగిపోతుంది. వీటివల్ల కీలకమైన పథకాల అమలు సాధ్యం కావడం లేదు. ఉదాహరణకు ఎన్టీఆర్ వైద్య సేవ బకాయిలు భారీగా పెరిగిపోయాయి. ఈ పథకానికి నిధుల సర్దుబాటు చేయడం ప్రభుత్వానికి ఇబ్బందికరంగా మారింది. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు ఇష్టానుసారంగా అధికారులు వ్యవహరించారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో కూడా అలానే కొనసాగుతోంది. పొలిటికల్ గవర్నెన్స్ ను అమలు చేయాలని చంద్రబాబు చెబుతున్నప్పటికీ అధికారులు వినిపించుకోవడం లేదు. కన్సల్టెంట్లు ప్రభుత్వంలో హవా కొనసాగిస్తున్నారు. కన్సల్టెంట్లు చెప్పిన మాటనే ప్రభుత్వం పాటిస్తోంది.. కొన్ని సందర్భాలలో కన్సల్టెంట్లు చెప్పినట్టుగానే చంద్రబాబు చేయాల్సి వస్తుంది. దీనివల్ల సోషల్ మీడియాలో విష ప్రచారం జరుగుతోంది. సూపర్ సిక్స్ పథకాలలో ఇంకా రెండు అమలు కావడం లేదు. యువతకు 20 లక్షల ఉపాధి అవకాశాలు.. ఇది సాధికాకపోతే నెలకు 3000 నిరుద్యోగ భృతి.. ప్రతినెల మహిళకు 1500 రూపాయల చొప్పున ఆడబిడ్డ నిధి ఇస్తామని ఇచ్చిన హామీ అమలు కావడం లేదు. ఇక మిగతా పథకాలు తల్లికి వందనం.. అన్నదాత సుఖీభవ.. దీపం 2.. స్త్రీ శక్తి పథకాలు విజయవంతంగా అమలవుతున్నాయి. కొంతమంది నేతలు ఇష్టానుసారంగా ప్రవర్తిస్తున్నారు. దారుణంగా వ్యాఖ్యలు చేస్తున్నారు. అవినీతి వ్యవహారాలకు పాల్పడుతున్నారు. పోలీస్ విధుల్లో కూడా జోక్యం చేసుకుంటున్నారు. వారి వల్ల కూటమి ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తోంది.. ఎమ్మెల్యేలు వ్యవహార శైలి మార్చుకోవాల్సిన అవసరం ఉంది. స్వయంగా చంద్రబాబు రంగంలోకి దిగి హెచ్చరికలు జారీ చేస్తున్నారంటే.. ప్రజాప్రతినిధులు ఎలా వ్యవహరిస్తున్నారో అర్థం చేసుకోవచ్చు. గతంలో ఇలా చేసి వైసిపి ప్రజల నుంచి ఎలాంటి ఫలితాన్ని ఎదుర్కొన్నదో అందరూ చూశారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వానికి అటువంటి పరిస్థితి రాకూడదంటే నేతలు జాగ్రత్తగా ఉండడం చాలా మంచిది

## అగ్రికల్చర్ లోహాఫ్ మూన్ స్ట్రక్చర్ విధానం..

అనంతపురం : ఉమ్మడి అనంతపురం జిల్లా.. కరవుకు కేరాఫ్ అడ్రస్.. దేశంలోనే అతి తక్కువ వర్షపాతం నమోదయ్యే ప్రాంతం. ఏళ్ల తరబడి కరువు కాటకాలు వేధిస్తున్నా.. మొక్కవోని ఆత్మవిశ్వాసంతో, భూమాతపై నమ్మకంతో వ్యవసాయాన్నే నమ్ముకుని ధైర్యంగా ముందడుగు వేసే రైతన్నలు ఎందరో. కానీ కాలం మారుతోంది. అనంత రైతులు టెక్నాలజీ బాట పడుతున్నారు. మూస ధోరణి వీడి.. సరికొత్త సాంకేతిక పద్ధతులతో సాగులో అద్భుతాలు చేస్తున్నారు. సంప్రదాయ విధానాలను పక్కనబెట్టి హార్టీకల్చర్, పండ్ల తోటల సాగులో రాణిస్తున్నారు. హాఫ్ మూన్ స్ట్రక్చర్ విధానాన్ని ఎక్కువగా ఆఫ్రికా దేశాలలో ఉపయోగిస్తుంటారు. వర్షాభావ పరిస్థితులు ఉన్న ప్రాంతాలలో ఈ విధానం ద్వారా వ్యవసాయం చేపడుతుంటారు. హాఫ్ మూన్ స్ట్రక్చర్ అంటే.. కొండకు వాలుగా ఉన్న పొలాలలో అర్ధ చంద్రాకారపు ఆకారంలో గుంతలు తవ్వడం. సాధారణంగా ఈ గుంతలు ఒకటి నుంచి రెండు మీటర్ల వ్యాసం కలిగి ఉంటాయి. ఈ విధంగా చేయడం ద్వారా వర్షపు నీటిని నిల్వ చేయవచ్చు. అలాగే నేల సారవంతాన్ని పునరుద్ధరించవచ్చు. ఈ విధానం ద్వారా రైతులు భారీగా పెట్టుబడులు లేకుండానే బీడు భూములను పునరుద్ధరించుకోవచ్చు. ఇలా కొండకు వాలుగా గుంతలు తవ్వటం ద్వారా వర్షం కురిసినప్పుడు ఆ వర్షపు నీరు వీటిలో చేరి అక్కడే ఇంకిపోతుంది. కరవు పరిస్థితులను ఎదుర్కొనేందుకు ఈ విధానం అనుసరిస్తుంటారు. అలాంటి ఓ రైతే ప్రమీలమ్మ. ఆఫ్రికా దేశంలో అనుసరించే హాఫ్‌మూన్ విధానంతో గత ఎనిమిది సంవత్సరాలుగా పంటలు సాగు చేస్తూ రోజువారీ ఆదాయం పొందుతున్నారామె. తన సక్సెస్ స్టోరీతో ఏకంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నుంచి కూడా అభినందనలు అందుకున్నారు ప్రమీలమ్మ. కళ్యాణదుర్గం మండలంలోని భట్టువానిపల్లికి చెందిన ప్రమీలమ్మకు మూడు ఎకరాల పొలం ఉంది. అర ఎకరంలో ఏ – గ్రేడ్ పద్ధతిలో కూరగాయలు, ఆకుకూరలు సాగు చేస్తున్నారు ప్రమీలమ్మ. మిగతా రెండున్నర ఎకరాలలో వేరుసెనగ పంట పండిస్తున్నారు. సేంద్రీయ వ్యవసాయ పద్ధతులను ఉపయోగిస్తూ రసాయనాలకు దూరంగా సొంతంగా తయారుచేసుకున్న జీవామృతాన్ని పిచికారీ చేస్తూ పంటలు సాగు చేస్తున్నారు.

# పాలమూరు రంగారెడ్డి అక్రమాలపై సమగ్ర విజిలెన్స్ విచారణ జరపాలి

## విజిలెన్స్ డీజీకి రాచాల యుగంధర్ గౌడ్ ఫిర్యాదు



(సమయం ప్రతినిధి మహబూబ్‌నగర్) : పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం (PRLIS) కింద దేవరకద్ర నియోజకవర్గంలోని కురుమూర్తి రాయ రిజర్వాయర్ పనుల అమలులో జరిగిన అక్రమాలు, నాణ్యతా లోపాలు, ఆర్థిక అవకతవకలపై సమగ్ర విజిలెన్స్ విచారణ జరపాలని "విజిలెన్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ జనరల్ ఖా చౌహాన్ కి శనివారం బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్ పిర్యాదు చేశారు. అనంతరం ఫిర్యాదుకు సంబంధించిన వివరాలను మీడియాకు వెల్లడించారు.

**రాచాల కామెంట్స్:**

పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం (PRLIS)లో భాగంగా దేవరకద్ర నియోజకవర్గం, భూత్పూర్ మండలం, కరివెన గ్రామ పరిధిలో నిర్మాణంలో ఉన్న కురుమూర్తి రాయ రిజర్వాయర్ పనుల అమలులో తీవ్రమైన అక్రమాలు, ఆర్థిక అవకతవకలు, విధి విధానాల ఉల్లంఘనలు మరియు నాణ్యతా లోపాలు చోటుచేసుకున్నాయనే తీవ్రమైన ఆరోపణలు ఉన్నాయి. సంబంధిత అంశాలపై తక్షణమే సమగ్ర విజిలెన్స్ విచారణ నిర్వహించవలసిందిగా విజిలెన్స్ అధికారులను కోరడం జరిగింది. సదరు పనులను నీటిపారుదల & CAD శాఖ మూడు ప్యాకేజీలుగా విభజించి క్రింది కాంట్రాక్ట్ ఏజెన్సీలకు అప్పగించారు.

ప్యాకేజీ నెం. 13 - M/s NECL-BVSR-PLR (JV)
ప్యాకేజీ నెం. 14 - M/s Sushee-Prasad (JV)
ప్యాకేజీ నెం. 15 - M/s Sushee-Prasad (JV)

ప్రజా ధనాన్ని పరిరక్షించడం మరియు ప్రభుత్వ పనుల్లో పారదర్శకత, జవాబుదారీతనాన్ని నిర్ధారించుట దృష్ట్యా క్రింది అంశాలపై సమగ్ర విచారణ చేపట్టాలని డైరెక్టర్ జనరల్ ని ఫిర్యాదు చేశామని చెప్పారు.

**1). టెండర్ల కేటాయింపులో అక్రమాలు**

గత ప్రభుత్వ హయాంలో టెండర్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించకుండా, కొంతమంది కాంట్రాక్ట్ ఏజెన్సీలకు అనుకూలంగా నిబంధనలను పక్కనబెట్టి ప్యాకేజీలు కేటాయించారనే తీవ్ర ఆరోపణలు ఉన్నాయి. అందువల్ల టెండర్ ప్రక్రియ మొత్తాన్ని సమగ్రంగా పరిశీలించవలసిన అవసరం ఉంది.

**2). స్థానిక వనరుల అక్రమ వినియోగం**

కాంట్రాక్ట్ ఏజెన్సీలు మరియు వారి సబ్ కాంట్రాక్టర్స్ ముఖ్యంగా AVR Constructions వారు అప్పటి అధికారంలో ఉన్న ప్రభుత్వ పెద్దల సహకారంతో సమీప ప్రాంతాల మండలాలైన భూత్పూర్ మరియు మూసాపేట, అడ్డాకుల మండలాల చెరువుల నుండి పెద్ద మొత్తంలో నల్లరేగడి మట్టిని ఎలాంటి చట్టబద్ధ అనుమతులు లేకుండా తవ్వి తరలించినట్లు తెలిసింది. ఈ ప్రక్రియలో సంబంధిత శాఖల అనుమతులు పొందలేదని స్పష్టమైన సమాచారం ఉన్నది. స్థానిక గ్రామస్తులు మరియు ప్రజాప్రతినిధుల అభ్యంతరాలను పూర్తిగా నిర్లక్ష్యం చేశారు. పర్యావరణ మరియు రెవెన్యూ నిబంధనలను ఉల్లంఘించారు.

**3).నాణ్యతా లోపాలు మరియు సాంకేతిక ప్రమాణాల ఉల్లంఘన**

పనుల అమలులో డిజైన్, క్వాంటిటీ మరియు క్వాలిటీ ప్రమాణాలను పాటించకుండా తీవ్ర నిర్లక్ష్యం జరిగినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా మట్టి పనులు మరియు బండ్ నిర్మాణం: అవసరమైన స్థాయిలో కంపాక్షన్ చేయకపోవడం వల్ల నిర్మాణ నాణ్యత దెబ్బతిన్నది.

**కాంక్రీట్ పనులు:**

నిర్దేశిత గ్రేడ్ మిశ్రమాలు మరియు నిర్మాణ కొలతలు పాటించలేదు.

రేవెట్‌మెంట్ పనులు: నాసిరకమైన పనితనం కారణంగా భవిష్యత్తులో బండ్ కోతకు గురయ్యే ప్రమాదం ఉంది.

**4). ఆర్థిక అక్రమాలు మరియు అదనపు బిల్లుల క్లెయిమ్**

ఒప్పంద నిబంధనల ప్రకారం పనులు పూర్తి చేయకపోయినా, కాంట్రాక్ట్ ఏజెన్సీలు భారీ మొత్తంలో బిల్లులు క్లెయిమ్ చేసినట్లు సమాచారం ఉంది. అదేవిధంగా నాసిరకంగా చేసిన పనులను సరిచేయకుండా Revised Estimates పేరుతో అదనపు నిధుల ప్రతిపాదనలు సమర్పించారు. క్షేత్రస్థాయిలో జరగని పనులకు కూడా పెద్ద మొత్తంలో బిల్లులు క్లెయిమ్ చేశారని అనుమానాలు ఉన్నాయి. ప్రాజెక్టు నిర్మాణం కొరకు వినియోగించిన మట్టి, రేవెట్‌మెంట్ రాయి, ఇసుక, మెటల్ తదితర నిర్మాణ సామగ్రికి ఆమోదించిన లీడ్ దూరాలను డీవియేట్ చేసి ప్రభుత్వానికి ఆర్థిక నష్టం కలిగించినట్లు తెలుస్తోంది. ప్రభుత్వానికి చెల్లించవలసిన సీనరేజ్ ఛార్జీలు ఇతర రాయల్టీ చెల్లింపులను కూడా ఉల్లంఘించినట్లు సమాచారం ఉంది.

**5). I&CAD శాఖ నిర్లక్ష్యం**

ఈ అక్రమాలపై స్థానిక ప్రజాప్రతినిధులు మరియు ప్రజలు పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ, ఇప్పటివరకు సంబంధిత అధికారులు ఎటువంటి కఠిన చర్యలు తీసుకోలేదు. ఇది సంబంధిత అధికారులు కాంట్రాక్ట్ ఏజెన్సీల మధ్య అంతర్గత అవగాహన ఉన్నదనే అనుమానాలకు తావిస్తోంది. పై అంశాలన్నింటినీ పరిగణనలోకి తీసుకొని, విజిలెన్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం ద్వారా తక్షణమే ఉన్నత స్థాయి సమగ్ర విచారణ నిర్వహించాలన్నారు.క్షేత్రస్థాయి సాంకేతిక తనిఖీలు నిర్వహించి పనుల నాణ్యతను పరిశీలించాలని మట్టి పనులు, కాంక్రీట్ రేవెట్‌మెంట్ పనులు అంగీకరించిన ప్రమాణాల ప్రకారం జరిగాయో లేదో నిర్ధారించాలన్నారు. మెజర్‌మెంట్ బుక్స్ (M-Books), చెల్లించిన బిల్లులు, Revised Estimates మరియు ఇతర ఆర్థిక లావాదేవీలపై ప్రత్యేక ఆర్థిక ఆడిట్ నిర్వహించాలన్నారు. ప్రభుత్వానికి జరిగిన ఆర్థిక నష్టాన్ని అంచనా వేయాలని టెండర్ల కేటాయింపు మరియు పనుల అమలులో జరిగిన అక్రమాలను వెలికితీసి, బాధ్యులైన కాంట్రాక్ట్ ఏజెన్సీలు మరియు సంబంధిత అధికారులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజా ధన పరిరక్షణ మరియు ప్రభుత్వ పనుల్లో పారదర్శకతను నిలబెట్టుట దృష్ట్యా ఈ విషయంపై తక్షణ చర్యలు తీసుకోవలసిందిగా విజిలెన్స్ డీజీని రాచాల కోరారు. డీజీని కలిసిన వారిలో సంపత్ కుమార్, బత్తుల జితేందర్, గోటూరి రవీందర్, దివాకర్ గౌడ్, రేనట్ల మల్లేష్, ధర్మేంద్ర సాగర్ తదితరులు ఉన్నారు.

# పూటన్‌పల్లి వద్ద కోర్టు నిర్మాణం చేపట్టాలి

## - విద్యార్థి, యువజన సంఘాల నాయకులు





జోగులాంబ గద్వాల్ : జోగులాంబ గద్వాల్ జిల్లా కేంద్రంలోని పూటన్‌పల్లి సమీపంలో ప్రతిపాదిత కోర్టు స్థలాన్ని ఈరోజు విద్యార్థి, యువజన సంఘాల నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పూటన్‌పల్లి ప్రాంతంలో కోర్టు నిర్మాణం చేపడితే జిల్లా ప్రజలకు న్యాయ సేవలు మరింత సులభంగా అందుబాటులోకి వస్తాయని తెలిపారు. అలాగే కోర్టు నిర్మాణం వల్ల ఆ ప్రాంతంలో మౌలిక సదుపాయాలు అభివృద్ధి చెంది, వ్యాపార ఇతర అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతమై గద్వాల్ పట్టణ అభివృద్ధికి దోహదపడుతాయని పేర్కొన్నారు. ప్రజల అవసరాలు, భవిష్యత్ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం వెంటనే కోర్టు నిర్మాణ పనులను ప్రారంభించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో PDSU జిల్లా అధ్యక్షులు హాలింపాష, సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ గద్వాల్ జిల్లా నాయకులు జమ్మిచేడు కార్తీక్, USFI రాష్ట్ర సహాయ కార్యదర్శి వామన్‌పల్లి రంగస్వామి, TNSF రాష్ట్ర అధికార ప్రతినిధి సుభాన్, PYL జిల్లా అధ్యక్షుడు బిరిల్లి దానయ్య, మహేష్, పరుశరామ్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమాస్తుల వేలానికి రంగం సిద్ధం

హైదరాబాద్ : రాష్ట్రంలో అవినీతి నిరోధక శాఖ ప్రతియేటా వందలాది మంది ప్రభుత్వ అధికారులను లంచాలు తీసుకుంటూ లేదా ఆదాయానికి మించిన ఆస్తులు కూడబెట్టిన కేసుల్లో పట్టుకుంటోంది. సోదాల సమయంలో భారీ మొత్తంలో నగదు, బంగారాన్ని, స్థిరాస్తులు, బ్యాంకు డిపాజిట్లు, ఇతర విలువైన ఆస్తులను స్వాధీనం చేసుకుంటుంది. అయితే, ఈ ఆస్తులు చివరకు ప్రభుత్వ ఖజానాకు చేరుతాయా? మళ్లీ సంబంధిత వారికి తిరిగి ఇస్తారా.. ఆ ఆస్తులను ఏం చేస్తారు..? ఎక్కడికి తరలిస్తారు అనే విషయాలు ప్రజల్లో చర్చనీయాంశంగా మారాయి.వాస్తవానికి ఏసీబీ సోదాల్లో పట్టుబడిన నగదును నేరుగా ప్రభుత్వ ఖజానాలో డిపాజిట్ చేస్తారు. బంగారం, వాహనాలకు విలువ కట్టించి వేలం వేస్తారు. వీటితో పాటు షేర్లు, మ్యూచువల్ ఫండ్స్ ఫిక్స్ డిపాజిట్లను కోర్టు ఉత్తర్వుల మేరకు.. బ్యాంకులు లేదా ఇతర ఆర్థిక సంస్థల ద్వారా మూసివేస్తారు. ఆ మొత్తాన్ని ప్రభుత్వ ఖాతాకు బదలీ చేయిస్తారు.ఒకవేళ అక్రమాస్తుల్లో కబ్జాలు చేసినవి గానీ, ప్రభుత్వ భూములు గానీ ఉంటే ప్రత్యేక చట్టం ద్వారా స్వాధీనం చేసుకుని తిరిగి ప్రభుత్వానికి అప్పగిస్తారు. అయితే, ఇక్కడ ట్విస్ట్ ఏమిటంటే.. అధికారుల ఆక్రమాస్తులను వేలం వేసిన ఘటనలు రాష్ట్ర చరిత్రలో ఇప్పటి వరకు లేవని అధికారులు చెబుతున్నారు.ప్రభుత్వ, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులందరూ అవినీతి నిరోధక చట్టం పరిధిలోకి వస్తారు. విధి నిర్వహణలో భాగంగా రూ.100 లంచం తీసుకున్నా చట్టపరమైన చర్యలు తప్పవు. లంచం తీసుకుంటూ పట్టుబడిన వారితో పాటు ఆదాయానికి మించి ఆస్తులు కూడబెట్టిన అధికారులను ఏసీబీ అరెస్ట్ చేసి, వారి ఆస్తులను స్వాధీనం చేసుకుంటుంది. ఈ సందర్భంగా నగదు, బంగారం, ఆస్తి పత్రాలు, బ్యాంకు ఖాతాలు, బినామీ ఆస్తుల వివరాలను కోర్టులో సమర్పిస్తుంది. ఆ తరువాత సంబంధత అధికారికి నోటీసులు జారీ చేసి.. ఆయా ఆస్తులకు సంబంధించిన చట్టబద్ధమైన ఆదాయ వనరులను వివరించాలని కోరుతుంది. సరైన ఆధారాలు సమర్పించకపోతే ఆదాయానికి మించి ఆస్తుల కేసు నమోదు చేసి, ప్రివెన్షన్ ఆఫ్ కరప్షన్ చట్టం కింద ఛార్జ్‌షీట్ దాఖలు చేస్తుందికోర్టులో విచారణ పూర్తయిన తరువాత నిందితుడు దోషిగా తేలితేనే అక్రమాస్తులపై తుది చర్యలు ప్రారంభమవుతాయి. లంచాల ద్వారా కొనుగోలు చేసిన ఆస్తులను నేరాల ద్వారా కూడబెట్టిన ఆస్తులుగా పరిగణించి ప్రభుత్వానికి అప్పగించాలని కోర్టు ఆదేశించవచ్చు. ఇళ్లు, ప్లాట్లు వంటి స్థిరాస్తులను ప్రభుత్వం స్వాధీనం చేసుకుని బహిరంగ వేలం ద్వారా విక్రయించే అవకాశం ఉంటుంది. అలా వచ్చిన మొత్తాన్ని ప్రభుత్వ ఖాతాలో జమ చేస్తారు.ఏసీబీ సోదాల్లో స్వాధీనం చేసుకున్న నగదును ప్రభుత్వ ఖజానాలో డిపాజిట్ చేస్తారు. బంగారం, వాహనాలకు విలువ నిర్ధారించి కోర్టు అనుమతితో వేలం వేయవచ్చు. షేర్లు, మ్యూచువల్ ఫండ్లు, ఫిక్స్ డ్ డిపాజిట్లను కూడా చట్ట ప్రక్రియ పూర్తయిన తరువాత ప్రభుత్వ ఖాతాలకు బదిలీ చేసే అవకాశం ఉంటుంది.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పలువురు ఉన్నతాధికారులను ఆదాయానికి మించిన ఆస్తుల కేసుల్లో ఏసీబీ అరెస్టులు చేసింది. వీరిలో కొందరు అధికారులు రూ.100 కోట్లకుపైగా అక్రమాస్తులు కూడబెట్టినట్లు విచారణలో బయటపడినట్లు సమాచారం. ఈ కేసుల్లో నిందితులు దోషులుగా తేలి, అక్రమాస్తులు వేలం దశకు చేరితే ప్రభుత్వానికి వేల కోట్ల రూపాయల ఆదాయం సమకూరే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు.

# నూతన పింఛన్ల మంజూరులో బీడీ కార్మికులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి



(సమయం ప్రతినిధి అమరచింత) : వనపర్తి జిల్లా అమరచింత మండలం లోని మస్తీపూర్ గ్రామంలో బీడీ ఫ్యాక్టరీ దగ్గర బీడీ పనిపై ఆధారపడి జీవిస్తున్న బీడీ కార్మికులకు జీవన భృతి పెన్షన్ లు గత ప్రభుత్వం పూర్తిగా బీడీ చేసే వారందరికీ ఇవ్వకుండా కొంతమంది కి మాత్రమే ఇచ్చి మిగతా వారికీ ఇప్పుడు అప్పుడు అంటు బీడీ కార్మికుల పెన్షన్ లాగిన్ లాక్ చేసి కాలం గడిపారు తర్వాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రస్తుతం ఇస్తున్న పెన్షన్‌లు పెంచుతామాని, కొత్త పెన్షన్‌లు ఇస్తామని చెప్పి రెండు సంవత్సరాల 6 నెలలు దాటింది ఇప్పుడు జూన్ 2 రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా కొత్త పెన్షన్‌లు బీడీ కార్మికులకు, వికలాంగులకు,విడో, వృద్దుల పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకోమని అధికారులు ప్రకటన చేశారు. కానీ 13 వ తేది వచ్చిన ఆన్లైన్ సైట్ ఓపెన్ చేయక పోవడంతో ప్రజలు చాలా ఇబ్బందులకు గురివ్వుతున్నారు కనుక అమరచింత మండలం లోని ప్రధానంగా బీడీ కూలీ పై ఆధారపడి జీవించే గ్రామాలలో ఉన్న బీడీ కార్మికులకు మొదటి ప్రాధాన్యతగా బీడీ కార్మికులకు పెన్షన్ లు ఇచ్చేటట్లుగా జిల్లా మరియు మండల అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం. లేనిచో కార్మికులను, మిగతా వారిని అంతా ఏకం చేసి ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో తెలంగాణ ప్రగతి శీల బీడీ వర్కర్స్ యూనియన్ (TUCI) జిల్లా కార్యదర్శి సి రాజు, కార్మికులు రత్నమ్మ, సి పద్మ, భాగ్యమ్మ, జయమ్మ, శైలజ, బుజ్జమ్మ, జనార్దనమ్మ, చంద్రకళ, తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతంగా కొనసాగుతున్న “జ్ఞాన చైతన్య బస్సు యాత్ర”

## - ఎంపీ డాక్టర్ మల్లు రవి గారు





**సమయం ప్రతినిధి:** నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి గారు చేపట్టిన “జ్ఞాన చైతన్య బస్సు యాత్ర” వనపర్తి నియోజకవర్గంలో జెండా ఊపి నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి, మున్సిపల్ చైర్మన్ మాదవి రమేష్ శెట్టి .ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ మల్లు రవి మాట్లాడుతూ, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు, ఈడబ్ల్యూఎస్ వర్గాలు ఇతర బడుగు, బలహీన వర్గాల ప్రజలకు భారత రాజ్యాంగం కల్పించిన హక్కులు, అవకాశాలు పూర్తిస్థాయిలో అందేలా కృషి చేయడం కాంగ్రెస్ పార్టీ యొక్క ప్రధాన లక్ష్యమని తెలిపారు.బి సామాజిక న్యాయం, సమాన అవకాశాలు, విద్య, ఉపాధి, ఆర్థిక సాధికారత మరియు సంక్షేమ పథకాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు ఈ జ్ఞాన చైతన్య బస్సు యాత్రను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. సమాజంలోని వెనుకబడిన వర్గాలు తమ హక్కుల పట్ల చైతన్యవంతులై ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగ విలువల పరిరక్షణ, సామాజిక సమానత్వం సాధన, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తోందని, ప్రజల హక్కుల సాధనలో ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు. ఈ జ్ఞాన చైతన్య బస్సు యాత్ర ద్వారా గ్రామీణ పట్టణ ప్రాంతాల్లోని ప్రజలకు రాజ్యాంగ హక్కులు, విద్యా అవకాశాలు, ఉపాధి పథకాలు, సామాజిక సంక్షేమ కార్యక్రమాలపై విస్తృత అవగాహన కల్పించడం జరుగుతోందని తెలిపారు.బి ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి గారు,వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, యువజన నాయకులు, మహిళా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని యాత్రకు తమ మద్దతు తెలిపారు.

# యాప్ వినియోగంపై రైతులకు, వ్యాపారులకు అవగాహన కల్పించాలి

## ప్రతి ఊరిలో ఆదర్శ రైతులకు శిక్షణ ఇవ్వాలి: ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**(సమయం ప్రతినిధి) :** నందిగామ వ్యవసాయ రంగంలో ఎరువుల పంపిణీ కోసం ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన డీఏపీ యాప్ విధానంతో రైతులు, ఫెర్టిలైజర్ వ్యాపారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, దీనిపై క్షేత్రస్థాయిలో విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు. రంగారెడ్డి జిల్లా నందిగామలో నిర్వహించిన వ్యవసాయ శాఖ ఉన్నతాధికారుల సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొని రైతుల సమస్యలపై పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు పత్తి, వరి, మొక్కజొన్న తదితర పంటలకు అవసరమైన ఎరువులను శాస్త్రీయ అవగాహన లేకుండా వినియోగిస్తున్నారని తెలిపారు. గతంలో యూరియా కొరత వస్తుందనే భయంతో అవసరానికి మించి ఎరువులను కొనుగోలు చేసి నిల్వ చేసుకునే పరిస్థితులు ఉండేవని గుర్తు చేశారు. యూరియా పంపిణీలో యాప్ విధానాన్ని ప్రవేశపెట్టిన తర్వాత ఆ సమస్య కొంత మేరకు పరిష్కారమైందన్నారు. అయితే ప్రస్తుతం పైలట్ ప్రాజెక్టుగా అమలు చేస్తున్న డీఏపీ యాప్‌లో అనేక సాంకేతిక సమస్యలు తలెత్తుతున్నాయని ఎమ్మెల్యే అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ లోపాల కారణంగా డీలర్లు, రైతులు ఎరువులు కొనుగోలు చేయడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా పట్టణ ప్రాంతాలకు సమీపంలో ఉన్నప్పటికీ, చాలా మంది రైతులకు స్మార్ట్‌ఫోన్ వినియోగం, యాప్ ద్వారా నమోదు ప్రక్రియపై ఇంకా పూర్తి స్థాయి అవగాహన లేదన్నారు. విధానాలను రూపొందించే అధికారుల అంచనాలకు, క్షేత్రస్థాయిలో రైతులు ఎదుర్కొంటున్న వాస్తవ పరిస్థితులకు మధ్య వ్యత్యాసం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. రాబోయే సాగు సీజన్‌కు ముందే డీఏపీ యాప్‌కు సంబంధించిన సమస్యలను పరిష్కరించి, రైతులకు సులభతరం చేసే చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. గ్రామ స్థాయిలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించిన ఎమ్మెల్యే, ప్రతి గ్రామం నుంచి ఇద్దరు లేదా ముగ్గురు ఆదర్శ రైతులను ఎంపిక చేసి వారికి ముందుగా యాప్ వినియోగంపై శిక్షణ ఇవ్వాలని ప్రతిపాదించారు. ఆ రైతులు తమ గ్రామాల్లోని ఇతర రైతులకు మార్గనిర్దేశం చేసి ఎరువుల కొనుగోలులో సహాయపడతారని తెలిపారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ అదనపు డైరెక్టర్లు కే. విజయ్ కుమార్, బి. నరసింహారావు, ఏడీఏలు మాధవి, సత్యంబాబు, ఏడీఎస్ శైలజతో పాటు రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా ఉన్న వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# బోధన్ లో కనిపించని షకీల్

నిజామాబాద్ : ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో.. గులాబీ పార్టీ సభ్యత్వ నమోదు సన్నాహక సమావేశాలు జోరుగా జరుగుతున్నాయి. మీటింగ్స్ కు హాజరవుతున్న పార్టీ నేతలంతా ఐక్యతా రాగం ఆలపిస్తున్నారు. మాజీ ఎమ్మెల్యేలు, ముఖ్య నేతలు జట్టుగా, కలిసి కట్టుగా సమావేశాల్లో పాల్గొన్ని క్యాడర్‌లో జోష్ నింపుతున్నారు. ఇక్కడ మొత్తం 9 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉండగా.. ఒక్క బోధన్ మినహా అన్ని చోట్ల సమావేశాల నిర్వహణ పూర్తయింది. చివరికి నియోజకవర్గ ఇన్చార్జ్ లేని బాన్సువాడలోనూ మూడు మండలాలకు ఓ సమావేశం చొప్పున పూర్తి చేశారు. కానీ? మాజీ ఎమ్మెల్యే షకీల్ బాధ్యుడిగా ఉన్న బోధన్‌లో మాత్రం పట్టించుకునే నాధుడే లేడు. అక్కడ అసలు సన్నాహక సమావేశం జరుగుతుందో లేదో కూడా తెలియని గందరగోళ పరిస్థితులు ఉన్నాయట. ఈనెల 1న మీటింగ్ ఉంటుందని ప్రకటించి.. వాయిదా వేశారు. తిరిగి ఎప్పుడు ఉంటుందో తెలియదు. సభ్యత్వ నమోదును ప్రతిష్టాత్మకంగా తీలుకున్న బీఆర్ఎస్ఎక్కడికక్కడ ఇన్చార్జిలను నియమించి రిపోర్టులు తెప్పించుకుంటోంది. బోధన్‌లో మాత్రం సమావేశం జరగకపోవడం, ఇన్చార్జ్ షకీల్ అందుబాటులో ఉండటం లేదన్న ఫిర్యాదులపై గులాబీ బాస్ ఆగ్రహంగా ఉన్నట్టు తెలిసింది. పార్టీ తరపున నిరసన కార్యక్రమాలు చేయాలని ఆదేశాలు వచ్చినా.. ఇక్కడ ఇప్పటి వరకు ఒక్కటంటే ఒక్క కార్యక్రమం కూడా జరగలేదు. ఈ పరిణామాలు నాయకత్వానికి ఇబ్బందిగా మారడంతో పాటు? పార్టీ క్యాడర్ సైతం నిరుత్సాహంగా ఉన్నట్టు తెలుస్తోంది.గత అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత జరిగిన పరిణామాలతో దుబాయ్ వెళ్లిపోయారు షకీల్. అక్కడి వ్యాపారాల్లో బిజీ అయ్యారట. అప్పట్లో ఆయన బోధన్ వైపు కన్నెత్తి చూడకపోవడంతో మాజీ ఎమ్మెల్యే భార్యే అడపాదడపా పార్టీ వ్యవహారాలను చక్కబెట్టారు. తర్వాత కొన్నాళ్ళకు తిరిగి వచ్చిన షకీల్ ఇక యాక్టివ్ పాలిటిక్స్ చేస్తానని ప్రకటించారు. మళ్లీ ఏం జరిగిందో ఏమో.. తెలియదుగానీ? ఇంకోసారి దుబాయ్ ఫ్లైట్ ఎక్కేశారు.

# 25న రానున్న లెనిన్...

హైదరాబాద్ : ఏజెంట్’ వంటి భారీ డిజాస్టర్ ఫ్లాప్ తర్వాత , బాగా గ్యాప్ తీసుకున్న అఖిల్, ‘లెనిన్’ చిత్రం తో ఈ నెల 25 న మన ముందుకు రాబోతున్నాడు. ఈ సినిమా పై అక్కినేని ఫ్యాన్స్ లో బోలెడన్ని ఆశలు ఉన్నాయి. ఎందుకంటే ఇప్పటి వరకు విడుదల చేసిన ప్రతీ కంటెంట్ చాలా ప్రామిసింగ్‌గా అనిపిస్తున్నాయి. అంతే కాకుండా అఖిల్ ఈ చిత్రం లో చాలా అద్భుతంగా నటించాడని , ముఖ్యంగా సెకండ్ హాఫ్ అదిరిపోయిందని ఇండస్ట్రీ వర్గాల్లో వినిపిస్తున్న టాక్. మొత్తానికి అఖిల్ ఈ సినిమాతో మొట్టమొదటి బ్లాక్ బస్టర్ హిట్‌ని అందుకోబోతున్నాడని, ఇక్కడి నుండి ఆయన వెనక్కి తిరిగి చూసుకోవాల్సిన అవసరమే ఉండదని అంటున్నారు. అలాంటి సినిమా ఇప్పటికే ఒకసారి వాయిదా పడింది. ఇప్పుడు మరోసారి వాయిదా పడింది అంటూ వార్తలు వినిపిస్తున్నాయి.ముందుగా ఈ చిత్రాన్ని మే డే సందర్భంగా ‘మే 1’ న విడుదల చేద్దామని అనుకున్నారు. కానీ ఏప్రిల్ 30 న ‘పెద్ది’ చిత్రం విడుదల కాబోతుందని అప్పటికే ఆ చిత్ర మేకర్స్ అధికారిక ప్రకటన చేయడంతో, అఖిల్‌కి రామ్ చరణ్‌తో ఉన్నటువంటి అనుబంధానికి విలువని ఇస్తూ, మా ‘లెనిన్’ చిత్రాన్ని జూన్ 25కి వాయిదా వేస్తున్నట్టు చెప్పుకొచ్చారు నిర్మాతలు. కానీ అసలు నిజం అది కాదు, సినిమా ఇంకా పూర్తి కాకపోవడం వల్లే వాయిదా పడిందని ఇప్పుడు అర్థం అవుతోంది. ట్రేడ్ నుండి అందుతున్న సమాచారం ఏమిటంటే ఈ సినిమా జూన్ 25 న కూడా విడుదల కావడం లేదట. పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ బాగా సమయం తీసుకుంటుందని , కొన్ని ఎఈచీ షాట్స్ డెలివరీ అవ్వాల్సిన అవసరం ఉందని , ఇప్పటి వరకు అవి డెలివరీ అవ్వలేదని అంటున్నారు.అంతే కాకుండా ఎడిటింగ్ వర్క్ కూడా ఇంకా పూర్తి అవ్వలేదట. కేవలం ఫస్ట్ హాఫ్ ని మాత్రమే ఇప్పటి వరకు లాక్ చేసినట్టు సమాచారం.




OWNED, PRINTED AND PUBLISHED BY KARNAM BHASKAR RAO, PRINTED AT SHREYA SREE PRINTERS, H.NO.1-3-129, RAJENDRA NAGAR, MAHABUBNAGAR DIST., T.S. PUBLISHED AT SREEJA SREE PUBLICATONS, H.NO.1-3-129, RAJENDRA NAGAR, MAHABUBNAGAR DIST, T.S, RNI NO: APTEL/2012/47246 EDITOR : KARNAM BHASKAR RAO, Ph: 08542-222814, Cell: 9848997085